DD9 వార్త
తెలుగు దినపత్రిక
www.dd9vartha.com
సంపుటి: 1 సంచిక: 43 ఆదివారం, సెప్టెంబర్ 21, 2025 పేజీలు: 06 వెల: 3/-

## ఓట్ల చోరీకి..
## బోగస్ ఓట్లకు తేడా తెలియదు

- శ్యామ్ పిట్రోడా డైరెక్షన్ వల్లే ఈ సమస్యరాహుల్ తీరుపై మండిపడ్డ రామచంద్రరావు
- రేవంత్‌కు కేఇషన్ రెడ్డి ఫోబియా పట్టుకుందని ఎద్దేవా



2లో..

## ఐదేళ్లలో కోటిమంది మహిళలను
## కోటీశ్వరులను చేస్తాం

- అందుకోసం వివిధ పథకాలు అమలు చేస్తున్నాం
- ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణంతో భరోసా



4లో..

## నేటినుంచి బతుకమ్మ సంబరాలు

- శుభాకాంక్షలు తెలిపిన సిఎం రేవంత్



**హైదరాబాద్, సెప్టెంబర్20(డిడీ9 వార్త ):**

తెలంగాణ ఆడబిడ్డలందరికీ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. పూలను పూజిస్తూ ప్రకృతిని ఆరాధిస్తూ మహిళలు అత్యంత వైభవంగా నిర్వహించుకునే గొప్ప పండుగ బతుకమ్మ అని ఉద్ఘాటించారు. ఈ మేరకు సీఎం రేవంత్‌రెడ్డి ఓ ప్రకటన విడుదల చేశారు. తెలంగాణ సంస్కృతి 2లో..

## తెలంగాణ సాంస్కృతిక జీవనానికి ప్రతీక బతుకమ్మ

- బిఆర్ఎస్ అధినేత, మాజీ సిఎం కెసిఆర్ శుభాకాంక్షలు



**హైదరాబాద్, సెప్టెంబర్20(డిడీ9 వార్త ):**

తెలంగాణ అస్తిత్వానికీ, సాంస్కృతిక జీవనానికి బతుకమ్మ తరతరాల ప్రతీకగా నిచిందని రాష్ట్ర తొ ముఖ్యమంత్రి, బిఆర్ఎస్ అధినేత కెసిఆర్ తెలిపారు. 2లో..

# నేటినుంచి బతుకమ్మ సంబరాలు

### తెలంగాణ పల్లెల్లో సందడేసందడి
### రేపటి నుంచి దసరా శరన్నవరాత్రులు



**నిజామాబాద్,సెప్టెంబర్20(డిడీ9 వార్త ):**

మానవుడి జీవితంతో ముడిపడి ఉన్న ప్రతి వస్తువును ఆరాధనగా చూసి ప్రేమించి పూజించడం మన వారసత్వానికి నిదర్శనం. అందుకే ఆకాశం,నీరు,గా, నిప్పు, భూమిలనుపంచభూతాలుగా పూజిస్తున్నాం. మనజీవన విధానం అంతా కూడా ప్రకృతితో మమేకమై ఉం. ప్రకృతి ఆరాధన అన్న భారతీయ సంస్కృతితో పెనవేసుకుని ఉం. పుట్టలను,చెట్లను, పూలను పూజించే గొప్పతనం మన. దేవీ నవరాత్రులు, బతుకమ్మ పండగలు ఈ కోవలోకే వస్తాయి. ప్రకృతిని పూజించే మహత్తరమైన వేదికలు ఇవి. ఆవారం నుంచి బతుకమ్మ ఉత్సవాలు, సోమవారం నుంచి శరన్నవరాత్రి ఉత్సవాలు ప్రారంభం కానున్నాయి. ఈ రెండూ కూడా అమ్మవారిని పూజించే పండుగలే. తెలంగాణలో బతుకమ్మకు ఉన్న ప్రత్యేకతే వేరు. ప్రకృతి రమణీయకతకు బతుకమ్మ నిదర్శనం. ఇదో రకంగా గౌరీపూజను చేయడం.. అమ్మవారికి శరన్నవరాత్రులు ఎలా జరుపుతామో తెలంగాణాలో 9రోజులపాటు బతుకమ్మ వేడుకలను అలా జరపడం ఆనవాయితీ. ఈ 9 రోజుల్లో కూడా తీరొక్క పూలతో బతుకమ్మలను పేర్చి మహిళలంతా గుమిగూడా ఆడుకోవడం...ఆడపిల్లలను ఇంటికి రప్పించి వేడుక చేయడం పెద్ద సరదా. తెలంగాణ లోగిళ్లలో కులాలకు అతీతంగా బతుకమ్మను పెద్ద ఎత్తున ఆడుతారు. తొమ్మి రోజుల బతుకమ్మ వేడుకలు, నవ్రరాతుల దేవీ పూజలతో అంతటా సందడి కనిపించనుంది. రంగురంగుల పుష్ప సౌందర్యాల హంగులతో సింగారించు కొనే బంగరు కల్పవ్లగా బతుకమ్మను తెలంగాణవాసులు భావిస్తారు. ఓ పళ్లెంలో గుమ్మడి ఆకులు పరచి, వాటిని పసుపు కుంకుమలతో అలంకరిస్తారు. ముందుగా గుమ్మడి పువ్వుల్ని అమర్చి- అక్కడే తంగేడు, బీర, గన్నేరు, నిత్య మల్లె, బంతి వంటి పుష్పాల్నిపేర్చి కూర్చడం కళాత్మకంగా చేస్తారు. అదే పువ్వుల దొంతరపై తమలపాకులో పసుపు గౌరమ్మను అలంకరిస్తారు. ఆ పుష్ప సముదాయాన్నే బతుకమ్మగా వ్యవహరిస్తారు. మహిళలు లయాత్మకంగా అడుగులు వేస్తూ, చుట్టూ ప్రదక్షిణ చేస్తారు. బతుకమ్మ ఆవిర్భావం, గౌరీదేవి లీలలు, సామాజిక జీవన రీతులు, కుటుంబాల అనుబంధాలు, పురాణగాథలు, ఇతిహాస ఘట్టాల్ని వారు పాటల

మిగతా 2లో..

## కాంగ్రెస్‌లోకి వెళ్లే ఆలోచన లేదు



- కొత్త పార్టీపైనా ఇప్పుడే నిర్ణయం తీసుకోలే
- ఇరిగేషన్‌పై గతంలోనే కెటిఆర్‌ను హెచ్చరించా
- ఆల్మట్టిపై సిఎం పెదవి విప్పాల్సింద
- రాజకీయాల్లో తొక్కుకుంటూ ముందుకు పోవాల్సిందే
- మీడియా సమావేశంలో జాగృతి అధ్యక్షురాలు కవిత

**హైదరాబాద్,సెప్టెంబర్20(డిడీ9 వార్త ):**

సుప్రీం కోర్టు స్టే ఉన్నప్పటికీ ఆల్మట్టి ఆనకట్ట ఎత్తు పెంచేందుకు కర్ణాటక సిద్ధమైందని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత తెలిపారు. ఆల్మట్టిపై రాష్ట్ర ప్రభుత్వం వెంటనే సుప్రీంకోర్టుకు వెళ్లాలని అన్నారు. ఈ సందర్భంగా కవిత మీడియాతో మాట్లాడుతూ..ప్రభుత్వం వెళ్లకుంటే జాగృతి తరపున సుప్రీంకోర్టును ఆశ్రయిస్తానని, మహారాష్ట్ర ఇప్పటికే స్పంంచి కోర్టును ఆశ్రయిస్తామని ప్రకటించిందని తెలియజేశారు. ఆల్మట్టి ఎత్తు పెంచితే కృష్ణాలో క్రికెట్ ఆడుకోవడం తప్ప ఏమీ ఉండదని రేవంత్ ప్రభుత్వానికి చురకలంటించారు. పదేళ్లలో ఆర్డిఎస్ తుమ్మిళ్ల, పాలమూరు-రంగారెడ్డి పూర్తి చేసుకోలేకపోయామని ఆవేదన వ్యక్తం చేశారు. సిఎం రేవంత్ రెడ్డి కూడా కృష్ణా -ట్రైబ్యునల్ విచారణకు వెళ్లాలని సూచించారు. బిఆర్ఎస్ పార్టీ, మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్ రావు, సంతోష్ సోషల్ మీడియా తన పైనే దాడి చేస్తున్నాయని, సోషల్ మీడియాలో తనపై దాడిని ప్రజలు గమనిస్తున్నారని కవిత పేర్కొన్నారు. బిసి రిజర్వేషన్లపై ప్రభుత్వం నిర్ణయం తీసుకోకపోతే నిరసనలు తెలుపుతామని, ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేశానని..ఆమోంచాలని ఛైర్మన్ ను కోరానని చెప్పారు. ఫోన్ ద్వారా కూడా తన రాజీనామాను తెలియచేశానని అన్నారు. ప్రజాస్వామ్యంలో ఎన్ని పార్టీలు ఉంటే అంత మంచిదని, ప్రజాస్వామ్యంలో కొత్త పార్టీలు వస్తే స్వాగతిస్తామని చెప్పారు. తనతండ్రి పార్టీ పెట్టేప్పుడు కూడా అనేకంని సంప్రంచారని, తానూ అదే చేస్తున్నానని అన్నారు. తండ్రి పార్టీ నుంచి

మిగతా 2లో..

## యువత ఆకాంక్షలు విస్మరిస్తే
## తస్మాత్ జాగ్రత్త

- ప్రభుత్వాలకు వ్యతిరేకంగా ఉద్యమాలు తప్పవు
- కెటిఆర్ హెచ్చరిక



2 లో..

## మోహన్‌లాల్‌కు అత్యున్నత దాదాసాహెబ్ ఫాల్కే అవార్డు

- ఎక్స్ వేదికగా ప్రకటించిన కేంద్ర సమాచార శాఖ
- బహుముఖ ప్రజ్ఞాశాలిగా ప్రశంసలు



2 లో..

## వీసా రుసుం పెంపుతో తీవ్ర నష్టం

- అనేక టెక్ కంపెనీలు మూతపడే ప్రమాదం
- తెలుగు రాష్ట్రాల టెక్కీలకు తీరని నష్టం
- కేంద్రం చోద్యం చూస్తోందన్న శ్రీధర్ బాబు



**హైదరాబాద్,సెప్టెంబర్20(డిడీ9 వార్త ):**

హెచ్-1బీ వీసా రుసుం పెంచుతూ అమెరికా అధ్యక్షుడు ట్రంప్ వెలువరించిన ఉత్తర్వుల వల్ల భారతీయ టెక్ కంపెనీలకు తీవ్రనష్టం వాటిల్లే అవకాశం ఉందని తెలంగాణ ఐటీశాఖ మంత్రి శ్రీధర్‌బాబు అన్నారు. ముఖ్యంగా భారతీయ నిపుణలకు ఇదో ప్రమాదకరంగా పరిణమించ నుందన్నారు. సచివాలయంలో ఏర్పాటు-చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఉమ్మడి ఏపీలోని సాఫ్ట్‌వేర్ ఉద్యోగులపై పెద్దఎత్తున ప్రభావం ఉంటుందని అన్నారు. . ట్రంప్ నిర్ణయంతో చిన్న సాఫ్ట్‌వేర్ కంపెనీలు మూసుకొని వెళ్లిపోవాల్సిందే. విదేశాల నుంచి వచ్చే రెమి-టె-న్స్ తగ్గితే భారత్ ఆర్థిక వ్యవస్థపై ప్రభావం పడుతుం. హెచ్1బీ వీసా పొందుతున్న వారిలో టెక్ సంబంధిత ఉద్యోగులే అధికం అని శ్రీధర్‌బాబు అన్నారు. ఇప్పటికే 50 శాతం టారిఫ్‌లతో ట్రంప్ సర్కారు భారత్‌కు తీవ్ర నష్టం చేస్తోం. ఈ విషయంలో కేంద్ర ప్రభుత్వం ఎందుకు మౌనంగా ఉందన్నారు. దౌత్యపరంగా ఎందుకు చర్యలు తీసుకోవడం లేదన్నారు. అన్ని టెక్ కంపెనీలకు నష్టం వాటిల్లేలా, మెరుగైన ఉద్యోగాలు పొందాలనుకునే వారి ఆశలపై నీళ్లు చల్లేలా ట్రంప్ ఉత్తర్వులు ఉన్నాయి. అమెరికా ప్రభుత్వంతో చర్చలు జరపడంలో కేంద్రంలోని భాజపా ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని మండిపడ్డారు. . దేశంలోని రాష్ట్రాలతో సంబంధాల్లోనూ మోదీ సర్కారు పూర్తిగా విఫలమైం. ముఖ్యంగా దక్షిణా రాష్ట్రాల విషయంలో ప్రధాని మోదీ వైఖరి సరిగా లేదు. అమెరికాలోని టెక్ కంపెనీలు కూడా ట్రంప్ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తున్నాయి. ట్రంప్ నిర్ణయంపై కేంద్రం నుంచి దౌత్య చర్యలు లేవన్నారు.



## భారీతీయుల నెత్తిన
## ట్రంప్ మరో పిడుగు

- హెచ్-1బి వీసాల రుసుము భారీగా పెంపు
- ఏటా లక్ష డాలర్లుగా నిర్ణయిస్తూ ఉత్తర్వులు
- వీసా కావాలన్నా..రెన్యువల్ చేసుకోవాలన్నా చెల్లించాల్సిందే
- నేటినుంచే అమల్లోకి వీసా పెంపు నిబంధనలు
- ట్రంప్ నిర్ణయాన్ని సమర్థించిన అమెరికా కామర్స్ సెక్రటరీ హోవర్డ్

3 లో..

# నేడు సూర్యగ్రహణం

### భారత్‌లో కనిపించని ప్రభావం



**హైదరాబాద్,సెప్టెంబర్20(డిడీ9 వార్త ):**

సూర్యగ్రహణాలు ఎల్లప్పుడూ అమావాస్య రోజులలోనే సంభవిస్తాయి, కానీ ఈసారి అది సర్వ పితృ అమావాస్య నాడు సంభవిస్తుం. జ్యోతిషశాస్త్రం ప్రకారం, సూర్యగ్రహణానికి 12 గంటల ముందు సూతక కాలం ప్రారంభమవుతుం. ఈ సంవత్సరం రెండవ మరియు చివరి సూర్యగ్రహణం సెప్టెంబర్ 21 ఆవారం నాడు సంభవిస్తుం. ఇది పాక్షిక సూర్యగ్రహణం, గ్రహణానికి క్దొసేపటి ముందు సూతక కాలం ప్రారంభమవుతుం. సూతక కాలంలో ఎటువంటి శుభ కార్యాలు చేయకూడదు. సూతక కాలంలో గర్భిణీ స్త్రీలు, పిల్లలు,వృద్ధులు ముఖ్యంగా జాగ్రత్తగా ఉండా. సూర్యగ్రహణాలు గర్భిణీ స్త్రీలను ప్రభావితం చేస్తాయి, ఇది వారి పిల్లలపై ప్రతికూల ప్రభావాలను చూపుతుం. ఆదివారం సర్వ పితృ అమావాస్య రోజున సూర్యగ్రహణం రాత్రి 10:59 గంటలకు ప్రారంభ మవుతుం. సూర్యగ్రహణం శిఖరం ఉదయం 01:11 గంటలకు సంభవిస్తుం. సెప్టెంబర్ 22న మిగతా 2లో..

# యువత ఆకాంక్షలు విస్మరిస్తే తస్మాత్ జాగ్రత్త

- ప్రభుత్వాలకు వ్యతిరేకంగా ఉద్యమాలు తప్పవు
- కెటీఆర్ హెచ్చరిక

**హైదరాబాద్,సెప్టెంబర్20(డిడీ9 వార్త ):** యువత ఆకాంక్షలను ప్రభుత్వాలు విస్మరిస్తే, ప్రభుత్వాలకు వ్యతిరేకంగా ఉద్యమాలు వచ్చే ప్రమాదం ఉందని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కె.టి. రామారావు హెచ్చరించారు. దేశ యువత ఆకాంక్షలు ఆకాశాన్ని తాకుతుంటే, పాలకుల ఆలోచనలు మాత్రం పాకిస్థాన్, బంగ్లాదేశ్‌ల చుట్టూనే తిరుగుతున్నాయని విమర్శించారు. ప్రజల మౌలిక భావోద్వేగాలను రెచ్చగొడుతూ, మంంర్-మసీద్, ఎవరు ఏం తింటున్నారు.. ఎవరేం కట్టుకుంటున్నారన్న అంశాలపై ప్రజల దృష్టిని మళ్లించడంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ విజయం సాధించారని ఆరోపించారు. దేశ భవిష్యత్తుకు కీలకమైన అభివృద్ధి, ఆవిష్కరణలను మోడీ గాలికొదిలేశారన్నారు. చైనా, జపాన్, అమెరికా వంటి పశ్చిమ దేశాలతో పోటీ-పడి వారిని అధిగమించే ప్రయత్నం చేయాలే తప్ప, మనకన్నా వెనుకబడిన దేశాలతో పోల్చుకుని సంతృప్తి చెందడం సరికాదని పేర్కొన్నారు. సోషల్ మీడియాలో చురుగ్గా ఉండే యువత, రాజకీయాల్లోకి కూడా రావాలని కెటిఆర్ చెప్పారు. రాజకీయాలు యువత భవిష్యత్తును నిర్ణయిస్తున్నప్పుడు, యువత ఎందుకు రాజకీయాలను నిర్ణయించలేరు.. అని యువతకు పిలుపునిచ్చారు. ప్రపంచం అంతా ముసలితనంలో ఉంటే భారతదేశం మాత్రం యవరక్తంతో ఉరకలెత్తుతోందని అన్నారు. ఈ యువశక్తిని దేశ నిర్మాణానికి వాడుకోవడంలో పాలకులు విఫలమవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. 1985లో చైనా, భారత ఆర్థిక వ్యవస్థలు దాదాపు సమానంగా ఉండేవని, అప్పుడు చైనా తలసరి ఆదాయం 300 డాలర్లు అయితే మన 500 డాలర్లు అని పేర్కొన్నారు. కానీ, 40 ఏళ్ల తర్వాత చూస్తే, ఇండియా ఆర్థిక వ్యవస్థ 4 ట్రిలియన్ డాలర్లకే పరిమితం అయితే, చైనా 20 ట్రిలియన్ డాలర్లకు ఎదిగిందని వివరించారు. ఇప్పుడు చైనా తలసరి ఆదాయం 13,000 డాలర్లు అయితే మనది కేవలం 2,700 డాలర్లే అని పేర్కొన్నారు. చైనా మనల్ని ఎలా దాటిపోయిందో ప్రతి ఒక్కరూ ఆలోచించాలని కోరారు. అమెరికా, యూరప్‌లతో చైనా పోటీపడితే, మనం మాత్రం పాకిస్థాన్, బంగ్లాదేశ్‌లతో పోల్చుకుని మురిసిపోతున్నామని అన్నారు. అణుబాంబు దాడితో సర్వనాశనమైన జపాన్, కేవలం 23 ఏళ్లలోనే విధ్వంసం నుంచి వికాసం వైపు పయనించిందని గుర్తుచేశారు. 1945లో హీరోషిమా, నాగసాకిలపై అణుదాడి జరిగి లక్షలాది మంది చనిపోయినా జపాన్ కుంగిపోలేదన్నారు. ఎన్నో భౌగోళిక అననుకూలతలు ఉన్నా, ప్రకృతి వైపరీత్యాలు ముంచెత్తినా వాటన్నింటిని తట్టుకుని అద్భుత ఆవిష్కరణలు, పారిశ్రామికీకరణతో నేడు ప్రపంచంలోనే మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా జపాన్ ఎదిగిందని పేర్కొన్నారు. జపాన్ సాధించినప్పుడు భారతదేశం ఎందుకు సాధించలేకపోయిందో ప్రతీ ఒక్కరు ఆలోచించాలని కోరారు. గత పదేళ్లలో తెలంగాణ సాధించిన ప్రగతిని కెటిఆర్ సోదాహరణలతో వివరించారు. ప్రపంచంలోనే అతిపెద్ద ఎత్తిపోతల పథకం కాళేశ్వరం తెలంగాణలో ఉందని, ప్రపంచంలోనే అమెజాన్‌కు అతిపెద్ద క్యాంపస్ హైదరాబాద్‌లో ఉందని తెలిపారు. ప్రపంచంలోనే అతిపెద్ద ఇన్నోవేషన్ క్యాంపస్ హైదరాబాద్‌లో ఉందని, కేవలం 10 సంవత్సరాల్లోనే తెలంగాణ ఇన్ని చేయగలిగినప్పుడు, మిగతా భారతదేశం ఎందుకు చేయలేకపోయిందని నిలదీశారు.

## కాంగ్రెస్‌లోకి వెళ్లే ఆలోచన లేదు

*మొదటి పేజీ తరువాయి...*

బహిష్కరణకు గురైన కూతురిని తానేనని అన్నారు. ఆవారం చింతమడకలో జరిగే బతుకమ్మ వేడుకల్లో పాల్గొంటానని స్పష్టం చేశారు. కాంగ్రెస్ లోకి వెళ్లాలన్న ఆలోచన తనకు లేదని, కాంగ్రెస్ పెద్దలు ఎవరూ నన్ను తనను సంప్రంచలేదని అన్నారు. సిఎంరేవంత్ రెడ్డి ఎందుకలా అంటున్నారో తెలియదని.. భయపడుతున్నా రేమో? నని ఎద్దేవా చేశారు. నిజానికి వెళితేగిలితే రేవంత్ బయటకు వెళతారేమోనని అన్నారు. కాళేశ్వరం అంశంలో తప్ప మాజీ మంత్రి హరీష్ రావుపై తనకు వేరే కోపం లేదని, ఇరిగేషన్ పై 2016 లోనే బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసింట్ కెటిఆర్ కు సూచించానని అన్నారు. నేరుగా సిఎంకే ఫైళ్లు వెళ్తున్నాయని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసింట్ కెటిఆర్ కు చెప్పానని తెలిపారు. కింస్థాయి కమిటి పరిశీలన, ఆమోదం లేకుండానే సిఎంకు ఫైళ్లు వెళ్లాయని, జస్టిస్ పిసి ఘోష్ కమిషన్ నివేక చూస్తే అవన్నీ అర్థమవుతాయని అన్నారు. రాజకీయాల్లోఎవరూ స్పేస్ ఇవ్వరు.. తొక్కుకుంటూ వెళ్లాల్సిందేనని కవిత హెచ్చరించారు.

## 12 కోట్ల విలువైన గంజాయి పట్టివేత



**హైదరాబాద్,సెప్టెంబర్20(డిడీ9 వార్త ):** రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయంలో భారీగా ఖరీదైన హైడ్రోపోనిక్ గంజాయి పట్టుబడిం. డైరెక్టరేట్ ఆఫ్ రెవెన్యూ ఇంటలిజెన్స్ అధికారులు నిర్వహించిన సోదాల్లో మొత్తం 12 కిలోల గంజాయి స్వాధీనం చేసుకున్నారు. దుబాయ్ నుండి భారత్‌కు వచ్చిన ఒక మహిళా ప్రయాణికురాలుపై అధికారులు అనుమానం వ్యక్తం చేసి తనిఖీలు నిర్వహించారు. చెక్ఇన్ లగేజీని పరిశీలించగా 6 కిలోల హైడ్రోపోనిక్ గంజాయి ఉన్నట్లు- గుర్తించారు. ఆ మహిళకు సంబంధించిన మిస్సింగ్ లగేజీలో కూడా మరో 6 కిలోల గంజాయి బయటపడిం. ఇలా మొత్తంగా 12 కిలోల హైడ్రోపోనిక్ గంజాయి పట్టుబడింది. ఈ గంజాయికి అంతర్జాతీయ మార్కెట్‌లో సుమారు 12 కోట్లు- విలువ ఉంటు-ందని అధికారులు అంచనా వేస్తున్నారు. మహిళా ప్రయాణికురాలిని అరెస్ట్ చేసిన పోలీసులు, మత్తుపదార్థాల అక్రమ రవాణాకు సంబంధించి కేసు నమోదు చేశారు.

## వీసా ధరల పెంపు మోడీదే పాపం: రాహుల్

**న్యూఢిల్లీ,సెప్టెంబర్20(డిడీ9 వార్త ):** హెచ్ 1బీ వీసాలకు సంబంధించి లక్ష డాలర్ల దరఖాస్తు రుసుము ఉత్తర్వులపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సంతకం చేయడం, ఆ ఉత్తర్వులు ఈనెల 21వ తేదీ నుంచి అమల్లోకి రానుండటంపై విపక్ష కాంగ్రెస్ పార్టీ విమర్శల దాడి చేసిం. ఈ పరిణామంపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీని కాంగ్రెస్ అగ్రనేత, ఎంపీ రాహుల్ గాంధీ తప్పుపట్టారు. ట్రంప్ తొలిసారి దేశధ్యక్షుడుగా ఉన్నప్పుడు ఈ అంశాన్ని ట్రంప్ దృష్టికి తీసుకురాకపోవడంపై మోదీని తాను 2017లోనే ప్రశ్నించానని రాహుల్ గుర్తుచేశారు.

## ఓట్ల చోరీకి.. బోగస్ ఓట్లకు తేడా తెలియదు

**హైదరాబాద్,సెప్టెంబర్20(డిడీ9 వార్త ):** రేవంత్ రెడ్డికి కిషన్ రెడ్డి ఫోబియా పట్టుకుందని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామ చందర్ రావు మండిపడ్డారు. రాష్ట్ర ప్రభుత్వం చేయాల్సిన పనులు చేయకుండా ప్రతి విషయంలో కేంద్రపై నెపం వేస్తోందన్నారు. అధికారుల కొరతతో పాలనలో శూన్యత నెలకొం. గ్రూప్ వన్ సమస్యతో సెలెక్ట్ అయినవారూ, కాలేని వారూ బాధపడుతున్నారని అన్నారు. రాష్ట్ర రాజకీయాలు, పాలన, జాతీయ పరిణామాలపై రామ చందర్ రావు కీలక వ్యాఖ్యలు చేశారు. రేవంత్ రెడ్డి పాలనపై విమర్శలు చేస్తూనే, కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీపై కూడా తీవ్రంగా విరుచుకుపడ్డారు. రామ చందర్ రావు మాట్లాడుతూ.. శ్యామ్ పిట్రోడా ఇచ్చిన ట్రైనింగ్ కారణంగా రాహుల్ గాంధీ ఈ స్థితికి వచ్చారు. ఇప్పుడు 'ఓట్ల చోరీ' అనే కొత్త నాటకాన్ని తెరపైకి తెచ్చి ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్నారు. వాస్తవానికి ఓట్ల చోరీ ఏదీ లేదు. బోగస్ ఓట్లు- మాత్రం ఉన్నాయి. బోగస్ ఓట్లు- వేరు, ఓట్ల చోరీ వేరు. ఈ తేడా కూడా తెలియని రాహుల్ గాంధీ ఒకసారి ఓట్ల చోరీ అంటారు, ఇంకోసారి హైడ్రోజన్ బాంబ్ అంటారని ఎద్దేవా చేశారు. అంతేకాకుండా.. 'సిబిఐ మీద మాకు నమ్మకం ఉం. ప్రభుత్వం రాసిన లెటర్ ఇప్పటికే సిబిఐ ముందుం. కఉఌఆ ఇచ్చిన రిపోర్ట్ ఆధారంగానే పీసీ ఘోష్ విచారణ చేపట్టారు. అయితే ఆ విచారణలో నిందితులు ఎవరు అన్న తేల్చారా? విచారణ తర్వాత రాజకీయ నాయకులను ఎవరినైనా అరెస్ట్ చేశారా?' అని ప్రశ్నించారు. 'టె-ర్రరిజం, లెఫ్ట్ -టె-ర్రరిజం రెండూ ఒక్కటే. మావోయిస్టులతో చర్చలు అనేక సార్లు జరిగాయి. కానీ ఆ చర్చల వల్ల హింస తగ్గలేదు, పెరిగిం. హింస పెరగడం వల్లే ఆపరేషన్ కగార్ ముందుకు వచ్చిం. మావోయిస్టులతో చర్చలు జరపాలా వద్దా అన్నది కేంద్ర ప్రభుత్వం నిర్ణయిస్తుంది' అని స్పష్టం చేశారు.

## మోహన్‌లాల్‌కు అత్యున్నత దాదాసాహెబ్ ఫాల్కే అవార్డు

- 23నజరిగే కార్యక్రమంలో అవార్డు బహుకరణ
- అభినందనలు తెలిపిన ప్రధాని మోడీ

**న్యూఢిల్లీ,సెప్టెంబర్20(డిడీ9 వార్త ):** మలయాళ అగ్ర కథానాయకుడు మోహన్‌లాల్‌ను అత్యంత ప్రతిష్టాత్మక దాదా సాహెబ్ ఫాల్కే అవార్డు వరించిం. సినీ రంగానికి ఆయన చేసిన సేవలను గుర్తించి కేంద్ర ప్రభుత్వం ఈ అవార్డును ప్రకటించిం. శనివారం కేంద్ర సమాచార, ప్రసారశాఖ ఈ విషయాన్ని తెలియజేస్తూ ఎక్స్ వేదికగా పోస్ట్ పెట్టిం. 2023 సంవత్సరానికి గానూ మోహన్‌లాల్ దాదా సాహెబ్ ఫాల్కే అవార్డు అందుకోనున్నారు. నటుడు, దర్శకుడు, నిర్మాతగా భారతీయ చలన చిత్రరంగానికి ఆదర్శవంతమైన సేవలను అంంచారని పేర్కొం. మోహన్‌లాల్ అద్భుత ప్రతిభ, వైవిధ్యం, కృషి, పట్టుదల భారతీయ సినీ చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించదగ్గ అధ్యాయమని కొనిడియాడిం. ఈనెల 23న జరిగే 71వ నేషనల్ ఫిల్మ్ అవార్డ్స్ ప్రదానోత్సవంలో మోహన్‌లాల్ ఈ అవార్డును అందుకోనున్నారు. సినిమా నరంగంలో దాదాసాహెబ్ అవార్డు అత్యుత్తమైనదిగా గుర్తిస్తారు. మోహన్‌లాల్ ఇప్పటివరకూ మొత్తం 6 జాతీయ అవార్డులు గెలుచుకున్నారు. ఉత్తమ నటు-డిగా రెండు, స్పెషల్ జ్యూరీ అవార్డులు విభాగాల్లో నాలుగు విభాగాల్లో అవార్డు కైవసం కాగా, నిర్మాతగా 'వానప్రస్థానం' చిత్రానికి మరో అవార్డు వచ్చిం. కేరళ రాష్ట్ర అవార్డులు, ఫిలిం ఫేర్ అవార్డులు ఆయన కొత్తేమీ కాదు. సినిమాకు చేసిన సేవలకు గుర్తుగా భారత ప్రభుత్వం పద్మశ్రీ, పద్మ భూషణ్ అవార్డులతో సత్కరించిం. ఇప్పుడు దాదా సాహెబ్ ఫాల్కే అవార్డుతో ఆయన గౌరవాన్ని మరింత పెంచిం.మలయాళం సహా 5 భాషల సినిమాల్లో మోహన్‌లాల్ నటించి మెప్పించారు. భారతీయ సినీ పరిశ్రమకు మోహన్ లాల్ చేసిన సేవలు, ఆయన సినీ ప్రస్థానం ఆదర్శనీయం అని.. నటు-డిగా, దర్శకుడిగా, నిర్మాతగా భారతీయ సినీ పరిశ్రమకు ఆయన అంంచిన సేవలకు గానూ 'దాదా సాహెబ్ ఫాల్కే' అవార్డు ప్రకటించినట్లు- భారత సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖ తెలిపిం. మోహన్ లాల్ ప్రస్తుతం హీరోగా నటిస్తున్న చిత్రాల్లో ఒకటి 'వృషభ'. హిస్టారికల్ యాక్షన్ డ్రామాగా తెరకెక్కుతోన్న ఈ మూవీపై అనౌన్స్‌మెంట్ నుంచే అంచనాలు ఏర్పడ్డాయి. నంద కిషోర్ దర్శకత్వంలో కనెక్ట్ మీడియా, బాలాజీ -టెలిఫిలిమ్స్‌తో కలిసి అభిషేక్ వ్యాస్ స్టూడియోస్ ఈ చిత్రాన్ని నిర్మిస్తోం. ఈ మూవీ టీజర్ ఇప్పటికే విడుదలైం. 'యుద్ధాలు, భావోద్వేగాలు, గర్జన'.. ఈ సినిమా కథ ఇదే. మైథాలజీతో పాటు- యాక్షన్, డ్రామా, సస్పెన్స్ ఇలా అన్నికమర్షియల్ ఎలిమెంట్స్‌తో తెరకెక్కుతోన్న ఈ చిత్రంలో మోహన్ లాల్ నట విశ్వరూపాన్ని చూస్తారని మేకర్స్ చెప్పారు. తెలుగు, మలయాళం భాషల్లో ఏకకాలంలో ఈ సినిమా చిత్రీకరణ జరిగిం. హిందీ, కన్నడ భాషల్లోనూ సినిమా రిలీజ్ కానుం. తెలుగులో ఆయన నటించిన జనతా గ్యారేజ్ మంచి పేరు సంపాంచింది. మోహన్‌లాల్ దాదా సాహెబ్ ఫాల్కే అవార్డుకు ఎంపికైన సందర్భంగా ప్రధాని నరేంద్రమోదీ ఆయనకు శుభాకాంక్షలు చెప్పారు. ఆయనతో కలిసి దిగిన ఫొటోను పంచుకుంటూ మోహన్‌లాల్ నట వైవిధ్యాన్ని ప్రధాని ప్రశంసించారు. మలయాళ సినిమాకు దివిటీలా నిలిచారని కొనియాడారు. కేవలం మలయాళమే కాకుండా, తెలుగు, తమిళ, కన్నడ, హిందీ చిత్రాల్లోనూ అద్భుతమైన పాత్రలు పోషించారని, ఎంతో స్ఫూర్తిని నింపారని అన్నారు. మరో మలయాళ స్టార్ మమ్ముటి కూడా మోహన్‌లాల్‌కు అభినందనలు తెలిపారు. తనకు మోహన్‌లాల్ సోదరుడివంటివారని, ఆయన అద్భుత సినీ ప్రయాణినికి ఈ అవార్డు తగిన గుర్తింపు అని అన్నార

# నేటినుంచి బతుకమ్మ సంబరాలు

*మొదటి పేజీ తరువాయి...*

రూపంలో ఆలపిస్తారు. పసుపుబొట్టు పేరిట తాంబూలాలు ఇచ్చి పుచ్చుకొంటారు. బతుకమ్మను పసుపు, కుంకుమలతో ఆరాధించి వివిధ రకాల పదార్థాల్ని నివేదన చేస్తారు. ఆటపాటల అనంతరం, ప్రతి నిత్యం జలాశయాల్లో నిమజ్జనం చేయడం ఈ సంప్రదాయంలో ఒక భాగం. ప్రకృతి స్వరూపిణిగా అమ్మవారిని భావించి, వివిధ పుష్పాలతో పేర్చి 'బతుకమ్మ'గా ఆరాధిస్తారు. బతుకమ్మగా పిలిచే గౌరమ్మ అయినా, దేవీరూపాలలోని పదుగురు అమ్మలయిన లతాదేవి, అన్నపూర్ణ, రాజరాజేశ్వరి, పార్వతి, మహాలక్ష్మి, గాయత్రి, సరస్వతి, దుర్గ, మహిషాసురమర్దని, అపరాజితాదేవి అందరూ పరాశక్తికి చెంన ప్రధాన, ఉపప్రధాన, అంశాత్మక స్వరూపాలేనని మన పురాణాలు చెబుతు న్నాయి. భూమిమీ మట్టి, చెట్టు, నీరు, నిప్పులలోనే కాదు, గ్రామగ్రామాన వెలసిన ఎల్లమ్మ, బాలమ్మ, పోలేరమ్మ, పెద్దమ్మలు.. వంటి అమ్మలంతా ఆమెకు ప్రతీకలు, ప్రతిరూపాలే. ఇంతేనా, సమస్త సృష్టికే ఆమెనే మూలం.మహాలయ అమావాస్య నుంచి మహర్నవమి వరకు సాగే ఈ ఉత్సవం తెలంగాణ సాంస్కృతిక సౌరభ్నా వెదజల్లుతుంది.అందుకే మన జీవన విధానం, సామాజిక ఏకత్వానికి మన పండుగలు ప్రతీకలుగా నిలుస్తున్నాయి. జాతి చరిత్రకు, సంస్కృతికి, సంప్రదాయ వైభవానికి ఈ ఉత్సవాలు ఉపకరిస్తున్నాయి. తెలంగాణకు మాత్రమే ప్రత్యేకమైన బతుకమ్మ పండగలో ప్రకృతి ఆరాధనతో పాటు కుటుంబ కట్టుబాటు, ఆచారాలు ఇమిడి ఉన్నాయి. సంఘంలో క్రమశిక్షణకు, వ్యక్తుల ఆధ్యాత్మిక సరళికి ఇవి దోహదం చేస్తున్నాయి. ఈ పరంపర లోకే ఆశ్వయుజ మాసంలో నిర్వహించే శరన్నవరాత్రులు కూడా వస్తాయి. ఆటపాటల నేపథ్యంగా, నిత్య జీవన రీతికి అనుగుణంగా ఈ సంబరాల్ని కొనసాగిస్తారు. ప్రాణశక్తి, ప్రాణధాత్రి, ప్రాణేశ్వరి అనే ఆశక్తి నామాలకు ప్రతిబింబం. బతుకమ్మ అంటే బతుకునివ్వడంతో పాటు, సకల ప్రాణులకూ జీవశక్తిని అందజేసే ప్రకృతి, ఆకృతి- బతుకమ్మ. తొమ్మి రోజులపాటు బతుకమ్మ సందడి విలసిల్లుతుం. పూర్ణత్వానికి సంకేతం- తొమ్మి. నవ విధ భక్తి మార్గాలకు, నవ నిధులకు ప్రతిబింబంగా బతుకమ్మను తొమ్మిది రకాల పుష్పాలతో తొమ్మిది వరసల్లో అమరుస్తారు. ఈ తొమ్మిది రోజుల్లో- మొదటి, రెండో రోజుల్లో బొడ్డెమ్మగా, మూడో రోజు లక్ష్మీదేవిగా, నాలుగో రోజు గౌరమ్మగా ఆరాధిస్తారు. అయిదో రోజు అట్ల బతుకమ్మగా, ఆరో రోజు అలిగిన బతుకమ్మగా, ఏడో రోజు చకినాల బతుకమ్మగా, ఎనిమిదో రోజు దుర్గమ్మగా, తొమ్మిదో రోజు సద్దుల బతుకమ్మగా ఆరాధించడం సంప్రదాయం. తొమ్మిది రోజులూ గౌరీదేవి 'పూలమ్మ'గా పుట్టింటికి తరలి వచ్చినట్లు భావిస్తారు. తమ ఇంటి ఆడబిడ్డగా బతుకమ్మను భావిస్తూ, ఆరాధన చేస్తారు. తొమ్మిదో రోజున సద్దుల బతుకమ్మకు సాగనంపు వేడుక నిర్వహిస్తారు. గౌరమ్మను అత్తవారింటికి- అంటే, శివుడి వద్దకు పంపుతూ, సకల సౌభాగ్యాలూ అనుగ్రహించడానికి మళ్లీ తరలిరమ్మని వేడుకుంటారు. ప్రకృతి నుంచి ఆవిష్కృతమైన పూల పుంత బతుకమ్మ. జలాల్లో సమ్మిళితమై, చివరికి ఆ ప్రకృతిలోనే మమేకమవుతుంది. పూలతో బతుకమ్మ ఆవిర్భవించడం, ఆటపాటలతో అలరింతగా వేడుక చేయడం, నిమజ్జనంతో అనంత ప్రకృతిలో సంలీనం కావడం అనేవి- జగన్మాత సృష్టి, స్థితి, లయాత్మక తత్వాలకు సంకేతాలుగా భావించాలి. నవరాత్రుల్లో చేసే చక్రార్చనకు మరో రూపమే బతుకమ్మ ఆరాధన. ఇచ్ఛాశక్తి, క్రియాశక్తి, జ్ఞానశక్తుల సమ్మేళన రూపం ఆమె. 'ప్రకృతిని పూజించండి, పరిరక్షించండి. ఆ ప్రకృతే మిమ్మల్ని రక్షిస్తుం' అనే సామాజిక ఆత్మీయ సందేశాన్ని బతుకమ్మ అందిస్తుం.

## నేటినుంచి బతుకమ్మ సంబరాలు

*మొదటి పేజీ తరువాయి...*

ఆవారం నుండి ప్రారంభమవుతున్న ఎంగిలి పూల బతుకమ్మ సందర్భంగా రాష్ట్ర ప్రజలకు కెసిఆర్ శుభాకాంక్షలు తెలిపారు. పూలను దేవతగా కొచే బతుకమ్మ పండుగ, ప్రపంచ సంస్కృతీ సాంప్రదాయాల్లో తెలంగాణ ప్రత్యేకతను చాటు-తున్నదనీ అన్నారు. ఎంగి పూలతో ప్రారంభమై సద్దులతో ముగిసే తొమ్మి రోజుల బతుకమ్మ పండుగ, పల్లెలు పట్టణాల్లో.. మహిళలు పిల్లా పాపలతో ప్రత్యేక సాంస్కృతిక సందడి నెలకొంటు-ందని పేర్కొన్నారు. సబ్బండ వర్గాల భాగస్వామ్యంతో, నాటి తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో, తెలంగాణ అస్తిత్వ ఆకాంక్షలకు బతుకమ్మ ప్రధాన సాంస్కృతిక వేదికగా నిలిచిందని గుర్తు చేసుకున్నారు. నాటి బిఆర్ఎస్ ప్రభుత్వం బతుకమ్మను రాష్ట్ర పండుగగా ప్రకటించిందని, తెలంగాణ మహిళల ప్రత్యేక పండుగగా గుర్తించి కానుకగా బతుకమ్మ చీరలు అందజేసామని అన్నారు. కష్టాల నుంచి రక్షించి రాష్ట్ర ప్రజల జీవితాల్లో వెలుగులు నింపాలని, ప్రకృతి మాత బతుకమ్మను కెసిఆర్ ప్రార్థించారు.

## తెలంగాణ సాంస్కృతిక జీవనానికి ప్రతీక బతుకమ్మ

*మొదటి పేజీ తరువాయి...*

సాంప్రదాయలకు ఆడపడుచుల ఔన్నత్యానికి ప్రతీక అయిన బతుకమ్మ పండుగను ఆడపడుచులందరూ కలిసి సంతోషంగా చేసుకోవాలని సీఎం రేవంత్‌రెడ్డి ఆకాంక్షించారు. తెలంగాణ సామూహిక జీవన విధానానికి, కష్టసుఖాలను కలిసి పంచుకునే ప్రజల ఐక్యతకు ఈ పండుగ నిదర్శనమని పేర్కొన్నారు. ఎంగిలిపూల బతుకమ్మ నుంచి సద్దుల బతుకమ్మ వరకూ తొమ్మిది రోజుల పాటు- ఆట పాటలతో అందరూ వైభవంగా ఈ పండుగను జరుపుకోవాలని సూచించారు. రాష్ట్ర ప్రజల జీవితాల్లో వెలుగులు నింపాలని, అందరూ ఆనందంగా ఆరోగ్యంగా ఉండాలని గౌరమ్మను సీఎం రేవంత్‌రెడ్డి ప్రార్థించారు తెలంగాణ అస్తిత్వానికీ, సాంస్కృతిక జీవనానికి బతుకమ్మ తరతరాల ప్రతీకగా నిచిందని, పూలను దేవతగా కొచేదే బతుకమ్మ పండుగ అని ఉద్ఘాటించారు. ప్రపంచ సంస్కృతీ సాంప్రదాయాల్లో తెలంగాణ ప్రత్యేకతను చాటుతోందని తెలిపారు. ఎంగిలి పూలతో ప్రారంభమై సద్దులతో ముగిసే తొమ్మిది రోజుల బతుకమ్మ పండుగ, పల్లెలు పట్టణాలో.. మహిళలు పిల్లా పాపలతో ప్రత్యేక సాంస్కృతిక సందడి నెలకొంటుందని చెప్పుకొచ్చారు. తెలంగాణ అస్తిత్వ ఆకాంక్షలకు బతుకమ్మ ప్రధాన సాంస్కృతిక వేదికగా నిలిచిందని గుర్తు చేసుకున్నారు.

# నేడు సూర్యగ్రహణం

*మొదటి పేజీ తరువాయి...*

ఉదయం 03:23 గంటలకు గ్రహణం ముగుస్తుం. ఆ రోజు నుండి శరత్ నవరాత్రి కూడా ప్రారంభ మవుతుం. సూర్యగ్రహణం సూతక కాలం అ ప్రారంభమయ్యే 12 గంటల ముందు ప్రారంభమవుతుంది. దీని ఆధారంగా ఈ సూర్యగ్రహణం సూతక కాలం భారత ప్రామాణిక సమయం ప్రకారం సెప్టెంబర్ 21న ఉదయం 10:59 గంటలకు ప్రారంభం కావా. సూర్యగ్రహణం పూర్తి కావడంతో సూతక కాలం ముగుస్తుంది.ఈ సంవత్సరంలో ఇదే చివరి సూర్యగ్రహణం. కానీ, ఇది భారతదేశంలో కనిపించదు. ఫలితంగా దీని సూతక సమయం మన దేశంలో చెల్లదు. కాబట్టి, ఈ సూర్యగ్రహణం ప్రభావం ఇక్కడ ఉండదని అంటున్నారు. అయితే, హిందూ శాస్త్రాల ప్రకారం ఈ గ్రహణాలను అశుభకరంగా భావిస్తారు. ఈ క్రమంలో, ఈ ఏడాలో రెండో పాక్షిక సూర్యగ్రహణం సెప్టెంబర్ 21 రాబోతుం. కాగా, ఈ గ్రహణం ఎఫెక్ట్ భారత్‌లో ఉండదని సమాచారం. అందువల్ల మన దేశంలో సూతక కాలం వర్తించదు. చంద్రుడు సూర్యుడిని పాక్షికంగా కప్పేయడంతో సూర్యకాంతి కొంతమేర తగ్గుతుం. 2027 ఆగస్టు 2వ తేదీన సంభవించే సూర్యగ్రహణం ఈ దశాబ్దంలోనే అతి పెద్ద అని చెప్పాలి. ఆ తర్వాత 2114వ ఏడాదిలో ఇలాంటి గ్రహణం సంభవించే ఛాన్స్ ఉం. కాగా, రేపు ఏర్పడే ఈ పాక్షిక సూర్యగ్రహణం ఆస్ట్రేలియా, న్యూజిలాండ్, అట్లాంటిక్ మహాసముద్రం, అంటార్కిటికా, పసిఫిక్ మహాసముద్రం వంటి ప్రాంతాల్లోనే కనిపిస్తుం. సూర్యుడి నుంచి వెలువడే యూవీ కిరణాలు కళ్లకు హానికరం.. కాబట్టి ఈ గ్రహణాన్ని నేరుగా చూడొద్దని నిపుణులు సూచిస్తున్నారు. గ్రహణ సమయంలో గర్భిణీ స్త్రీలు ఇంట్లోనే ఉండి తగిన జాగ్రత్తలు తీసుకోవాలి.. ఈ సమయంలో ఆధ్యాత్మిక చింతన చేయడం మంచిదని జ్యోతిష్ట పండితులు తెలియజేస్తున్నారు.

## దాడుల్లో అక్రమ మద్యం పట్టివేత

**దాదాపు 22లక్షల విలువైన 449 మద్యం బాటిళ్ల స్వాధీనం**

**హైదరాబాద్,సెప్టెంబర్20(డిడీ9 వార్త ):** దసరా పండుగ సమీపిస్తున్న నేపథ్యంలో తెలంగాణ వ్యాప్తంగా మద్యం అక్రమ రవాణాపై ఎక్సైజ్ అధికారులు దాడులు ముమ్మరం చేశారు. దాడుల్లో దాదాపు 22లక్షల విలువ చేసే మద్యాన్ని స్వాధీనం చేసుకున్నారు. ప్రత్యేక తనిఖీల్లో రంగారెడ్డి, హైదరాబాద్, సికింద్రాబాద్ పరిధిలో పెద్దఎత్తున నాన్ డ్యూటీ పెయిడ్ క్కర్ స్వాధీనం చేసుకున్నారు. దాదాపు 585 బాటిళ్లు స్వాధీనం చేసుకోగా, వాటి విలువ సుమారు రూ.21.80 లక్షలు ఉంటుందని అధికారులు అంచనా వేశారు. రంగారెడ్డి ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారుల ఆధ్వర్యంలో పహాడీషరీఫ్ వద్ద వాహనాల తనిఖీల్లో గోవా, దిల్లీ, హరియాణా నుంచి మద్యం తీసుకువస్తున్న వారిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఒక్కొక్కరు 10 నుంచి 15 బాటిళ్లను అక్రమంగా రవాణా చేస్తున్నట్లు- గుర్తించారు. ఈ తనీఖీలో 449 మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకున్నామని అధికారులు వెల్లడించారు. హైదరాబాద్ డీటీఎఫ్ అధికారులు ధూల్‌పేట్‌లోని ఓ ఇంటిపై దాడి చేసి 72 సీసాలు పట్టు-కున్నారు. సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ సమీపంలో తనిఖీలు జరిపి 47 బాటిళ్లు స్వాధీనం చేసుకున్నారు. నాంపల్లి పిస్తా హౌజ్ ప్రాంతంలో దాడి చేసి 136 మద్యం సీసాలు స్వాధీనం చేసుకున్నారు. వాటి విలువ రూ.6.80 లక్షలు ఉన్నట్లు- అధికారులు తెలిపారు. అక్రమ రవాణా వల్ల తెలంగాణ ఎక్సైజ్ ఆదాయానికి నష్టం వాటిల్లుతుందని, దసరా వరకు ప్రత్యేక దాడులు కొనసాగుతాయని అధికారులు హెచ్చరించారు.

## యూరోపియన్ విమానాశ్రయాలపై సైబర్‌దాడి

**న్యూఢిల్లీ,సెప్టెంబర్20(డిడీ9 వార్త ):** లండన్‌లోని హీత్రో, బెల్జియంలోని బ్రసెల్స్, జర్మనీలోని బెర్లిన్ సహా పలు యూరోపియన్ విమానాశ్రయాలు సైబర్‌దాడికి గురయ్యాయి. దీంతో విమాన సర్వీసులకు తీవ్ర ఆటంకం కలిగిం. సైబర్ నేరగాళ్లు సర్వీస్ ప్రొవైడర్లను లక్ష్యంగా చేసుకోవడంతో చెక్-ఇన్, బోర్డింగ్ వ్యవస్థలు వంటి సేవలు నిలిచిపోయినట్లు- విమానాశ్రయ అధికారులు వెల్లడించారు. విమానాశ్రయ సేవల్లో అంతరాయం నెలకొనడంతో అనేక విమానాలు ఆలస్యం కాగా.. పలు విమానాలు రద్దయినట్లు అంతర్జాతీయ మీడియా వర్గాలు పేర్కొన్నాయి. దీంతో వివిధ దేశాలకు వెళ్లాల్సిన వేలాదిమం ప్రయాణికులపై ప్రభావం పడింది. విమానాల స్థితిని తెలుసుకోవడానికి సంబంధిత వెబ్‌సైట్లను పరిశీలిస్తూ ఉండాలని విమానాశ్రయ అధికారులు ప్రయాణికులకు సూచించారు. సైబర్ దాడి కారణంగా బ్రసెల్స్ విమానాశ్రయంలోని ఆటోమేటెడ్ చెక్ఇన్, బోర్డింగ్ సేవలు పనిచేయడం లేదని అక్కడి అధికారులు పేర్కొన్నారు. ప్రస్తుతం సిస్టమ్‌ను సరిచేసేందుకు తమ సాంకేతిక బృందం శ్రమిస్తోందని..త్వరలో సమస్యను పరిష్కరిస్తామని అన్నారు.

## మద్యం ముడుపుల కుంభకోణం

- షెల్ కంపెనీల ద్వారా విదేశాలకు సొమ్ము
- చెన్నై,హైదరాబాద్‌లో ముగిసిన సిట్ సోదాలు






**అమరావతి,సెప్టెంబర్20(డిడీ9 వార్త ):** మద్యం ముడుపుల కుంభకోణంలో చెన్నై, హైదరాబాద్‌లో సిట్ అధికారుల సోదాలు ముగిశాయి. చెన్నైలో మూడు కంపెనీల్లో శనివారం మధ్యాహ్నం వరకూ సోదాలు జరిగాయి. వైఎస్ జగన్ మోహన్ రెడ్డి సోదరుడు వైఎస్ అనిల్ రెడ్డికి చెంన మొత్తం 8 కంపెనీలు, ఆయన నివాసాలు రెండింటిపై సిట్ దాడులు చేసిం. ఇందులో భాగంగా కీలక డేటాను సిట్ బృందం స్వాధీనం చేసుకుం. చెన్నైలో ఆయా కంపెనీలకు చెందిన బ్యాంక్ లావాదేవీలు చూసే అకౌంటెంట్లు-, ఆడిటర్లను విచారణకు రావాల్సింగా నోటీ-సులు ఇవ్వాలని సిట్ అధికారులు భావిస్తున్నారు. హైదరాబాద్, విశాఖపట్నంలో సునీల్ రెడ్డి కంపెనీలపై నిర్వహించిన సోదాల్లో వైఎస్ అనిల్ రెడ్డి కంపెనీలకు నగదు బలీ అయినట్లు- అధికారులు గుర్తించారు. ఈ సమాచారం ఆధారంగానే సిట్ బృందాలు చెన్నై, హైదరాబాద్‌లో అనిల్ రెడ్డి నివాసాలు, కంపెనీలపై సోదాలు చేపట్టిం. చెన్నైలోని ఆల్వార్ పేట, విజిపి లేఅవుట్‌లోని అనిల్ రెడ్డి నివాసాలపైనా దాడులు నిర్వహించాయి సిట్ బృందాలు. మద్యం ముడుపులను బ్లాక్‌ను వైట్‌గా మార్చుకునేందుకు ఈ కంపెనీల ద్వారా విదేశాల్లోని షెల్ కంపెనీలకు పంపారని సిట్ భావిస్తోంది.2019 నుంచి 2024 వరకు ఈ కంపెనీల్లోకి వచ్చిన పెట్టు-బడులు, అనిల్ రెడ్డి కొనుగోలు చేసిన ఆస్తులు, నిధులు ఎక్కడ నుంచి వచ్చాయనే అంశాలపై ఆరా తీశారు. చెన్నై, హైదరాబాద్‌లో ఉన్న ఏడు బృందాలు ఈరోజు రాత్రికి విజయవాడ చేరుకునే అవకాశం ఉం. ఆ, సోమవారాల్లో డేటాను విశ్లేషించి తదనంతర దర్యాప్తును చేపట్టాలని సిట్ ఉన్నతాధికారులు భావిస్తున్నారు. సన్నిహితులు, సమీప బంధువులను సిట్ సరౌండ్ చేయడంతో వైసీపీ, తాడేపల్లి ప్యాలెస్‌లో ఉక్కపోత నెలకొంది.

# పిచ్చోడి చేతిలో రాయిలా.. ట్రంప్ నిర్ణయాలు !

అమెరికా అధ్యక్షుడు ట్రంప్ చేతిలో అధికారం..పిచ్చోడి చేతిలో రాయిలా మారిం. ఎప్పుడు ఎలాంటి నిర్ణయాలు తీసుకుంటారో అని అమెరికన్‌లే ఆందోళన చెందుతున్నారు. ఎందుకు ఓటేశామా..అని అమెరికన్ల తో పాటు ఎన్నారైలు కూడా నెత్తీనోరు బాదుకుంటున్నారు. ఎందుకటే ట్రంప్ ఎప్పుడు ఎలాంటి నిర్ణయం ప్రకటిస్తారో తెలియడం లేదు. ఇలాంటి నిర్ణయాలతో విదేశీయులతో పాటు, అమెరికన్లు కూడా తీవ్ర ప్రభావానికి లోనవుతున్నారు. ప్రధానంగా ఉద్యోగాలు కుంచించుకు పోతున్నాయి. ఉపాధి దక్కడం లేదు. విదేశీయులపై ఆంక్షల వల్ల, ట్రంప్ సుంకాల వల్ల అమెరికా ఆర్థిక పరిస్థితి దిగజారిపోతోం. ఎప్పుడు మాంద్యం ముంచుకొస్తుందో అన్న భయం వెన్నాడుతోం. తాజాగా హెచ్1 బి వీసాలపై ట్రంప్ తీసుకున్న నిర్ణయంపై టె÷-కంపెనీలు సైతం ఆందోళనచెందుతున్నాయి. అమెరికా అధ్యక్షుడిగా డోనాల్డ్ ట్రంప్ ఎన్నికైన నాటి నుంచి భారత్‌కు షాక్‌ల మీద షాక్‌లు తగులుతూనే ఉన్నాయి. ఇప్పటికే భారీ పన్నులతో భారత ఎగుమతులను దెబ్బకొట్టిన ట్రంప్.. తాజాగా అమెరికాలో ఉద్యోగం చేయాలనుకునే భారతీయులకు గట్టి షాకిచ్చారు. హెచ్1బీ వీసా దరఖాస్తు రుసుమును భారీగా పెంచేశారు. హెచ్1బీ వీసా వార్షిక రుసుమును లక్ష డాలర్లుగా నిర్ణయిస్తూ కార్యనిర్వాహక ఉత్తర్వుపై శుక్రవారం సంతకం చేశారు. ట్రంప్ తీసుకున్న ఈ నిర్ణయం భారత్, చైనాలపై తీవ్ర ప్రభావం చూపనుం. ఈ ఉత్తర్వు ప్రకారం ఇకపై అమెరికా వేదికగా పని చేస్తున్న కంపెనీలు విదేశీ నిపుణులను నియమించుకోవాలంటే ఇకపై ఏడాకి లక్ష డాలర్లు చెల్లించాలి. ఇ అమలు సాధ్యమా కాదా అన్నది ఓ నాలుగైదు రోజుల్లో తేలనుం. అయితే ట్రంప్ టారిఫ్ యుద్ధం కారణంగా అమెరికాలో ఉద్యోగావకాశాలు కూడా సన్నగిల్లుతున్నాయి. అమెరికా కార్మిక శాఖ గణాంకాల ప్రకారం ... గత నెలలో వ్యవసాయేతర ఉద్యోగ నియామకాలు అంచనాల కంటే తగ్గి 22 వేలకు పరిమితమయ్యాయి. అదే సమయంలో నిరుద్యోగిత రేటు- 4.2 శాతం నుంచి 4.3 శాతానికి పెరిగిం. అంతేకాదు, మే, జూన్ నెలలకు విడుదల చేసిన ఉద్యోగ గణాంక అంచనాలను కూడా భారీగా తగ్గించిం. అమెరికా ఆర్థిక వ్యవస్థ ఒత్తిడిలో ఉందనడానికి ఇ సంకేతమని విశ్లేషకులు అంటున్నారు. ట్రంప్ సుంకాలు అమెరికన్ కార్పొరేట్ కంపెనీల లాభాలపైనా ప్రభావం చూపనున్నాయని, దాంతో కంపెనీలు వ్యయ నియం త్రణపై దృష్టి సారిస్తాయని, పర్యవసానంగా అక్కడి జాబ్ మార్కెట్ మరింత బలహీనపడే అవకాశాలు న్నాయని జాండీ వివరించారు. అమెరికాకు ఆర్థిక మాంద్యం ముప్పు పొంచి ఉందని ప్రముఖ



ఆర్థిక రేటింగ్ కంపెనీ మూడీస్ చీఫ్ మార్క్ జాండీ హెచ్చరించారు. అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తీసుకుంటున్న విధాన నిర్ణయాలే ఇందుకు కారణమని ఆరోపించారు. ఇటీవల ట్రంప్ పలు దేశాలపై టారిఫ్‌లు ఫించిన విషయాన్ని ప్రస్తావించారు. టారిఫ్‌లు ఆయా దేశాలతో పాటు- అమెరికాపైనా ప్రభావం చూపిస్తాయని, దీనికితోడు ట్రంప్ అనుసరిస్తున్న వలస విధానం ఉద్యోగ నియామకాలను నెమ్మంచేలా చేసిందని చెప్పారు. ఫెడరల్ రిజర్వ్ విషయంలో ట్రంప్ నిర్ణయాల ప్రభావం వ్యాపార రంగంపై భారీగా ఉందని, పెట్టు-బడులు మందగించాయని వివరించారు. వీటన్నింటి ఫలితంగా అమెరికా ఆర్థికవృద్ధి నెమ్మదించడంతో పాటు- ద్రవ్యోల్బణం పెరుగుతోందని జాడీ ఆందోళన వ్యక్తం చేశారు. అయితే, ఆర్థిక మందగమనం లక్షణాలు ఇంకా బయటపడనప్పటికీ నిర్మాణ రంగంతోపాటు- ఉత్పాదక రంగంలో సూచనలు కనిపిస్తు న్నాయని అన్నారు. వివిధ దేశాలపై ట్రంప్ విధించిన టారిఫ్‌ల ప్రభావం అమెరికాలోని వినియోగదారుడిపై ఇంకా పూర్తిస్థాయిలో కనిపించడంలేదని జాడీ తెలిపారు. ఈ సందర్భంగా మదుపరులను జాడీ హెచ్చరిస్తూ ఆర్థిక మాంద్యంలో ఏ స్టాక్ కూడా సురక్షితం కాదని సూచించారు. యూఎస్ జీడీపీలో మూడోవంతు అంటే 33.33 శాతం ఇప్పటికే తిరోగమనంలోకి జారుకుందని జాండీ తెలిపారు. రాష్ట్రాలవారీగా చూస్తే, వ్యోమింగ్, మోంటానా, మిన్నెసోటా, మిస్సిస్సిప్పీ, కాన్సాస్, మసాచుసెట్స్‌కు ఆర్థిక మాంద్యం ముప్పు పొంచి ఉందన్నారు. ట్రంప్ అధికారంలోకి వచ్చిన తరువాత ప్రభుత్వ ఉద్యోగాలకు భారీగా కోతపెట్టడంతో వాషింగ్టన్ డీసీ కూడా ఆర్థిక ఇబ్బందులెదుర్కొంటోందని అన్నారు. 2008లో అమెరికా ఆర్థిక సంక్షోభాన్ని ముందే అంచనావేసిన ఆర్థికవేత్తల్లో జాండీ ఒకరు. ఆ సంక్షోభం అమెరికాతో పాటు మొత్తం ప్రపంచాన్ని కుపేసిన సంగతి విదితమే. అమెరికాలో ధరలు, ముఖ్యంగా నిత్యావసరాల రేట్లు- మళ్లీ పెరుగుతున్నా యని.. త్వరలోనే అందుకోలేని స్థాయికి ధరలు ఎగబాకవచ్చని జాండీ అన్నారు. తాజా ద్రవ్యోల్బణ గణాంకాలు కూడా ఈ విషయాన్ని స్పష్టం చేస్తున్నా యన్నారు. ధరాభారం కారణంగా అమెరికన్ల కొనుగోలు శక్తి కూడా తగ్గిందని, వినియోగదారుల వ్యయ వృద్ధి 2008-09 ఆర్థిక సంక్షోభ కాలం నాటి కనిష్ఠ స్థాయికి జారుకుందన్నారు. ఈ జూలై లో అమెరికాలో వినియోగదారు ధరల ఆధారిత ద్రవ్యోల్బణం మరో 0.2 శాతం పెరిగి 2.7 శాతానికి చేరుకుం. వచ్చే ఏడాకాలంలో సూచీ 4 శాతానికి ఎగబాకవచ్చని జాండీ అంచనా వేశారు. తత్ఫలితంగా అమెరికన్ల కొనుగోలు శక్తి మరింత తగ్గిపోవచ్చని జాండీ వివరించారు. వరుసగా రెండు త్రైమాసికాల పాటు జీడీపీ వృద్ధి రేటు క్షీణిస్తే ఆ దేశం ఆర్థిక మాంద్యంలోకి జారుకున్నట్లు గా పరిగణిస్తారు. ట్రంప్ సుంకాల యుద్ధం ఫలితంగా ... ఈ ఏడా తొలి త్రైమాసికం జనవరి-మార్చి లో అమెరికా జీడీపీ 0.50 శాతం క్షీణించగా.. రెండో త్రైమాసికం (ఏప్రిల్-జూన్)లో మాత్రం 3.3 శాతం వృద్ధిని నమోదు చేయగలిగిం. ప్రస్తుతం అమెరికా పరిస్థితి చావుతప్పి కన్ను లొట్టబోయినట్లుగా ఉం. పెరుగు తున్న ధరలు, సుంకాలతో పెరిగిన వాణిజ్య అనిశ్చితి, తగ్గుతున్న కొనుగోళ్లు మున్ముందు త్రైమాసికాల్లో ఆ దేశ జీడీపీని మాంద్యంలోకి నెట్టవచ్చునని తెలుస్తుం. తాజా నిర్ణయాలు మరింత సంక్షోభానికి కారణం అవుతాయని అంటున్నారు. విదేశ నిపుణులు ముఖ్యంగా భారతీయులు వెళితే అమెరికాలో పనిచేసే వారు కరువవుతారని ఆందోళన చెందుతున్నారు. అయితే ట్రంప్ నిర్ణయాలను అక్కడి చట్టాలు అడ్డుకుంటాయా లేదా అన్నదానిపై ఆధారపడి ఉంటుం.

## వీసా ఛార్జీల పెంపు నిర్ణయం సమర్థించుకున్న అధ్యక్షుడు ట్రంప్

### నిపుణులనే కోరుకుంటున్నామని వెల్లడ

**వాషింగ్టన్,సెప్టెంబర్20(డిడీ9 వార్త ):** అమెరికాలో ఉద్యోగం చేద్దామని కలలు కంటున్న భారతీయుల నెత్తిన డొనాల్డ్ ట్రంప్ యంత్రాంగం మరో పిడుగు వేసిం. హెచ్-1బీ వీసాల దరఖాస్తు రుసుమును లక్ష డాలర్లకు పెంచిన సంగతి తెలిసిందే. దీనిపై అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ స్పంంచారు. అత్యంత నైపుణ్యం కగిన వ్యక్తులే తమ దేశానికి రావాలని కోరుకుంటున్నట్లు- వ్యాఖ్యానించారు. దేశ భద్రతను దృష్టిలోపెట్టుకొనే ఈ నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించారు. ఈ చర్యను టెక్ పరిశ్రమ వ్యతిరేకించబోదని చెప్పారు. హెచ్-1బీ వీసా దరఖాస్తులపై వార్షిక రుసుమును లక్ష డాలర్లుగా నిర్ణయిస్తూ కార్యనిర్వాహక ఉత్తర్వుపై ట్రంప్ సంతకం చేశారు. ఇకపై అమెరికా వేదికగా పనిచేస్తున్న కంపెనీలు విదేశీ నిపుణులను నియమించు కునేందుకు జారీ చేసే ఒక్కో వీసాపై ఏడాదికి లక్ష డాలర్లు చ్లెంచాల్సి వస్తుంది. దీంతో కొత్త హెచ్-1బీ వీసా విధానం భారత్‌తో పాటు-, చైనా పైనా తీవ్ర ప్రభావం చూపనుం. ఈ నిర్ణయం సెప్టెంబర్ 21 నుంచి అమల్లోకి వస్తుం. దీనిని ట్రంప్‌తో సమర్థించారు. 1990లో అత్యంత నైపుణ్యం కలిగిన విదేశీ నిపుణుల కోసం హెచ్-1బీ వీసాను తీసుకొచ్చారు. యూఎస్‌లోని -టె-క్నాలజీ కంపెనీలు విదేశీ నిపుణుల కోసం ఇవి జారీ చేస్తాయి. హెచ్-1బీ వీసాదారుల్లో ఇండియా 71 శాతం వాటా కలిగిఉండగా, చైనా 11.7 శాతం వాటా కలిగిఉం. వీటిని మూడు నుంచి ఆరేళ్ల మధ్య కాలానికి మంజూరు చేస్తారు. తాజాగా విధించిన ఫీజుతో తీవ్ర స్థాయిలో ఆర్థికభారం పడనుం. తక్షణమే దీని ప్రభావం 60వేల మంది భారతీయులపై పడనుం. దాంతో వార్షిక భారం ఆరు బిలియన్ల డాలర్లు (రూ.53వేల కోట్లు-)గా ఉండనుం. అది పూర్తిస్థాయిలో చూసుకుంటే ఆ మొత్తం రూ.1.8 లక్షల కోట్లకు చేరనుం. ఇక వ్యక్తిగతంగా చూసుకుంటే.. ఆ భారం మోయలేనంతగా ఉంటుందని నిపుణులు అంచనా వేస్తున్నారు. అమెరికాలో ఒక మధ్యస్థాయి ఇంజినీర్ సంవత్సరానికి 1,20,000 డాలర్లు సంపాదిస్తే.. అందులో లక్ష డాలర్లు వీసా ఫీజు అంటే.. 80 శాతం జీతం అక్కడే పోతుం. దీనివల్ల అత్యక స్థాయిలో వేతనం పొందేవారు మినహా మిగిలినవారు యూఎస్ వలస వెళ్లడం పెనుభారమే అవుతుం. ఈ పరిస్థితుల్లో కంపెనీలు విదేశీ ఉద్యోగులను విధుల్లోకి తీసుకొనేందుకు మొగ్గుచూపకపోవచ్చు. ఇక, అమెరికాలో మాస్టర్స్, పీహెచ్‌డీ పూర్తి చేసిన తర్వాత హెచ్-1బీ వీసాలకు మారే కమ్యూనిటీ-లో కూడా భారతీయులదే ఆపత్యం. ఇప్పుడు ఈ పిడుగు లాంటి వార్త వారి కెరీర్ అవకాశాలకు భారీగా గండి కొట్టనుం.

## తిరుమల శ్రీవారికే శఠగోపం

- స్వామివారి పరకామణి దోపిడీ
- ఎక్స్ వేదికగా వైకాపా నేతలపై లోకేశ్ విమర్శలు

**అమరావతి,సెప్టెంబర్20(డిడీ9 వార్త ):** వైకాపా గజదొంగలు శ్రీవారి సొత్తూ దోచుకున్నారు. వందకోట్ల పరకా'మనీ' దొంగ వెనుక ఆ పార్టీ నేతలు ఉన్నారని మంత్రి నారా లోకేశ్ ధ్వజమెత్తారు. శ్రీవారిని కూడా దోపిడీ చేయడం దుర్మార్గమని అన్నారు. ఈ మేరకు వీడియోను 'ఎక్స్' ఖాతాలో పోస్టు చేశారు. జగన్ ఐదేళ్ల పాలనలో అవినీతి రాజ్యమేలిం. అరాచకం పెచ్చరిల్లిం. దొంగలు, దోపిడీదారులు, మాఫియా డాన్లకు ఏపీని కేరాఫ్ అడ్రస్ మార్చారు. గనులు, భూములు, అడవులు, సమస్త వనరులతోపాటు- జనాన్ని దోచుకున్న జగన్ గ్యాంగ్.. చివరకు తిరుమల శ్రీవారి సొత్తునూ వదల్లేదు. తాడేపల్లి ప్యాలెస్ ఆశీస్సులు, నాటి తితిదే ఛైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి అండదండలతో తిరుమల పరకామణిలో దొంగలు పడ్డారు. రూ.కోట్ల విలువైన సొత్తు కొల్లగొట్టారు. ఆ డబ్బులు రియల్ ఎస్టేట్‌లో పెట్టు-బడులు పెట్టారు. తిరుపతిలో భూమన నుంచి తాడేపల్లి ప్యాలెస్ వరకు వాటాలు అందాయని నిందితులే చెబుతున్నారు. ప్రపంచ వ్యాప్తంగా భక్తులు ఎంతో నమ్మకంతో కట్టిన ముడుపులు, హుండీలో వేసిన కానుకలు రూ.వందల కోట్లు- రవికుమార్ దోచుకుని వెళ్లినప్పుడు తితిదే ఛైర్మన్‌గా ఉన్న భూమన కరుణాకర్ రెడ్డి.. అతడి మనుషులు ఏకంగా ఈ కేసును లోక్ అదాలత్‌లో రాజీ చేయడానికి యత్నించారు. అధికార అండతో జగన్ గ్యాంగ్ శ్రీవారికి చేయని అపచారం లేదు. భక్తులు మహా ప్రసాదంగా భావించే లడ్డూను కల్తీ చేశారు. అన్న ప్రసాదాన్ని భ్రష్టు పట్టించారు. తిరుమల దర్శనాలను అమ్మేసి సామాన్య భక్తులకు స్వామివారి దర్శనం దుర్లభం చేశారు. ఏడుకొండల జోలికి వెళ్లొద్దు, శ్రీవారికి అపచారం తలపెట్టవద్దని.. నాడు చంద్రబాబు బతిమాలి చెప్పినా జగన్ వినలేదు. ఏడుకొండలవాడు చాలా పవర్ ఫుల్ సామి. ఆయనకు అపచారం తలపెట్టినా, ఆయన సన్నిలో అవినీతికి పాల్పడినా.. ఏం జరుగుతుందో తెలిసికూడా జగన్, భూమన ఏకంగా పరకామణినే దోచేశారు. గుడిలో హుండీని దోచేసిన పాపాలతో జగన్ గ్యాంగ్ పాపం పండిం. పరకామణి వీడియోలు ఈరోజు బయటపడ్డాయి.

## భారతీయుల నెత్తిన ట్రంప్ మరో పిడుగు

వాషింగ్టన్,సెప్టెంబర్20(డిడీ9 వార్త ): అమెరికా అధ్యక్షుడిగా డోనాల్డ్ ట్రంప్ ఎన్నికైన నాటి నుంచి భారత్‌కు షాక్‌ల మీద షాక్‌లు తగులుతూనే ఉన్నాయి. ఇప్పటికే భారీ పన్నులతో భారత ఎగుమతులను దెబ్బకొట్టిన ట్రంప్.. తాజాగా అమెరికాలో ఉద్యోగం చేయాలనుకునే భారతీయులకు గట్టి షాకిచ్చారు. హెచ్1బీ వీసా దరఖాస్తు రుసుమును భారీగా పెంచేశారు. హెచ్1బీ వీసా వార్షిక రుసుమును లక్ష డాలర్లుగా నిర్ణయిస్తూ కార్యనిర్వాహక ఉత్తర్వుపై శుక్రవారం సంతకం చేశారు. ట్రంప్ తీసుకున్న ఈ నిర్ణయం భారత్, చైనాలపై తీవ్ర ప్రభావం చూపనుం. ఈ ఉత్తర్వు ప్రకారం ఇకపై అమెరికా వేకగా పని చేస్తున్న కంపెనీలు విదేశీ నిపుణులను నియమించుకోవాలంటే ఇకపై ఏడాకి లక్ష డాలర్లు చెల్లించాల్సిఉంటుం అమెరికాలో హెచ్1బీ వీసాపై పని చేస్తున్న విదేశీ ఉద్యోగుల్లో దాదాపు 71 శాతం మంది భారతీయులే ఉంటారు. చైనీయులు 11.7 శాతం మంది ఉంటారు. అత్యంత నైపుణ్యం కగిన విదేశీ నిపుణులను నియమించుకునే వీలు కల్పిస్తూ 1990లో హెచ్1బీ వీసాను తీసుకొచ్చారు. ఈ వీసాను ఉపయోగించుకుని ఎంతోమంది విదేశీ నిపుణులు అమెరికాలోకి ప్రవేశించారు. హెచ్1బీ వీసాదారులకు లాటరీ విధానం ఉంది. ఈ వీసా కోసం దరఖాస్తు చేసేందుకు ముందుగా సాధారణ ఛార్జీలు చ్లెంచాలి. లాటరీలో ఎంపికైతే అదనపు ఛార్జీలు చెల్లించాలి. ఏడాదికి 85 వేల వీసాలను అమెరికా లాటరీ విధానం ద్వారా జారీ చేస్తుం. సాధారణంగా కంపెనీలే ఉద్యోగుల హెచ్1బీ వీసా ఛార్జీలను చెల్లిస్తుంటాయి. అయితే ప్రస్తుతం ఆ ఫీజును భారీగా పెంచేయడంతో కంపెనీలు పెను భారాన్ని ఎదుర్కోక తప్పదు. అమెరికాలో ఉద్యోగం చేద్దామని కలలు కంటున్న భారతీయులకు నిజంగానే ఇ పిడుగులాంటి వార్త. దీంతో కొత్త హెచ్1బీ వీసా విధానం భారత్‌తో పాటు-, చైనాపై తీవ్ర ప్రభావం చూపనుం. ప్రతి హెచ్-1బీ వీసాపై ఏటా లక్ష డాలర్లు రుసుం విధించినట్లు- యూఎస్ కామర్స్ సెక్రటరీ హోవార్డ్ లుట్నిక్ ప్రకటనలో పేర్కొన్నారు. దీనికి సంబంధించి ఇప్పటికే అన్ని పెద్ద కంపెనీలకు వివరించినట్లు- తెలిపారు. మీరు ఎవరికైనా శిక్షణ ఇవ్వదలుచుకుంటే ఇటీవల మన దేశంలోని గొప్ప యూనివర్సిటీల నుంచి పట్టభద్రులైన మన వారికి ఇవ్వండి. అమెరికన్లకు ట్రైనింగ్ ఇవ్వండి. మన ఉద్యోగాలను కొల్లగొడుతున్న వారిని ఇతర దేశాల నుంచి తీసుకురావడం ఆపండని లుట్నిక్ మీడియా సమావేశంలో పేర్కొన్నారు. ఈ నిర్ణయానికి టెక్నాలజీ రంగం మద్దతు ఇస్తుందని ట్రంప్ పేర్కొన్నారు. ఈ నిర్ణయంతో వారు చాలా సంతోషిస్తారని తెలిపారు. ట్రంప్ నిర్ణయంపై దిగ్గజ టెక్ కంపెనీలు అయిన యాపిల్, గూగుల్, మెటా ఇంతవరకు స్పంంచలేదు. 1990లో అత్యంత నైపుణ్యం కగిన విదేశీ నిపుణుల కోసం హెచ్-1బీ వీసా తీసుకొచ్చారు. హెచ్-1 బి వీసాలను మూడు నుంచి ఆరేళ్ల మధ్య కాలానికి మంజూరు చేస్తారు. దీంతో ఈ వీసాను ఉపయోగించుకొని ఎంతో మంది విదేశీ నిపుణులు అమెరికాలోకి ప్రవేశించి ఉన్నతోద్యోగాల్లో స్థిరపడ్డారు. మరోవైపు గోల్డ్‌కార్డును సైతం ట్రంప్ ప్రకటించారు. దీనికి 10 లక్షల డాలర్లుగా నిర్ణయించారు. దీని ద్వారా అమెరికాకు 100 బిలియన్ డాలర్లు సమకూరే అవకాశం ఉంది. పన్నుల తగ్గింపు, అభివృద్ధి ప్రాజెక్టులకు, రుణాల చ్లెంపులకు గోల్డ్‌కార్డు నిధులు వినియోగించనున్నట్లు ట్రంప్ తెలిపారు. ఈ సందర్భంగా అమెరికా కామర్స్ సెక్రటరీ హోవర్డ్ వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. పనికిరాని వ్యక్తులు అమెరికా రావొద్దని, హెచ్1బి అప్లికేషన్ ఫీజు పెంచే సమయంలో ఘాటు- విమర్శలు చేశారు. ఐటి కంపెనీలు అమెరికన్లనే నియమించుకోవాలని, పనికి రాని వ్యక్తులను అమెరికాలోకి రావడాన్ని ఆపేయాల్సిందేనని హోవర్డ్ స్పష్టం చేశారు. హెచ్1బి వీసాలతో అమెరికా వెళ్లేది ఎక్కువగా భారతీయులే ఉండడంతో హోవర్డ్ వ్యాఖ్యలు వారినే అవమానించే విధంగా ఉన్నాయని నెటిజన్లు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

## ట్రంప్ వీసా పిడుగులతో టెక్ కంపెనీలు అప్రమత్తం

- ఉద్యోగులు అమెరికా వీడి వెళ్లరాదటూ ఎగ్జియూటివ్ ఆర్డర్లు
- విదేశాల్లో ఉంటు వెంటనే అమెరికా చేరుకోవాలని ఆదేశం
- మెక్రోసాఫ్ట్, మెటా, జెపి మోర్గాన్ వంటి సంస్థల హెచ్చరిక




**వాషింగ్టన్,సెప్టెంబర్20(డిడీ9 వార్త ):** హెచ్-1బీ వీసాదారుల వార్షిక రుసుము లక్ష డాలర్లు విధిస్తూ అధ్యక్షుడు ట్రంప్ కార్యనిర్వాహక ఉత్తర్వుపై సంతకం చేసిన నేపథ్యంలో టెక్ కంపెనీలు అప్రమత్తమయ్యాయి. నూతన నిబంధనల నేపథ్యంలో అమెరికా వెలుపల ఉన్న హెచ్-1బీ, హెచ్-4 వీసాదారులు సెప్టెంబరు 21లోపు తిరిగిరావాలని కోరుతూ మైక్రోసాఫ్ట్ తమ ఉద్యోగులకు అడ్వైజరీ జారీ చేసినట్లు తెలుస్తోం. ఈ మేరకు అంతర్గత ఈమెయిల్ పంపించినట్లు రాయిటర్స్ కథనం వెల్లడించిం. అమెరికాలోనే విధులు నిర్వర్తిస్తున్న ఉద్యోగులు మంచి భవిష్యత్తు కోసం కొంతకాలం పాటు- అక్కడే పనిని కొనసాగించాలని సంస్థ సూచించినట్లు సమాచారం. హెచ్-1బీ వీసాపై ట్రంప్ ప్రకటన నేపథ్యంలో జుకర్‌బర్గ్ నేతృత్వంలోని టెక్ సంస్థ మెటా సైతం తమ ఉద్యోగులకు అడ్వైజరీ జారీ చేసిం. ట్రంప్ తీసుకున్న నిర్ణయంపై పూర్తి స్పష్టత వచ్చేవరకు కనీసం రెండు వారాల పాటు అమెరికాలోని ఉద్యోగులు ఎక్కడికీ వెళ్లొద్దని సూచించిం. ఇతర దేశాల్లో ఉన్న హెచ్-1బీ, హెచ్-4 వీసాదారులు 24 గంటల్లోపు తిరిగి యూఎస్‌కు వచ్చేలా ఏర్పాట్లు- చేసుకోవాలని కోరిం. అమెజాన్, జేపీ మోర్గాన్ వంటి సంస్థలు కూడా ఇదే విధమైన అడ్వైజరీలు జారీ చేశాయి. ట్రంప్ తీసుకొచ్చిన ఈ నూతన నిబంధన సెప్టెంబరు 21 నుంచి వర్తించనుం. ఈ నిబంధన అమల్లోకి వచ్చిన తర్వాత నుంచి హెచ్-1బీ వీసాదారులు ఎవరైనా అమెరికాలోకి ప్రవేశించాలన్నా.. లేదా ప్రవేశించే ప్రయత్నాల్లో భాగంగా ఈ వీసాకు దరఖాస్తు చేసుకున్నా లక్ష డాలర్లు చెల్లించాల్సి ఉంటుంది. ఈ నేపథ్యంలోనే టెక్ కంపెనీలు తమ ఉద్యోగులను అప్రమత్తం చేస్తున్నాయి.ప్రఖ్యాత టెక్ కంపెనీలైన ఇన్ఫోసిస్, విప్రో, కాగ్నిజెంట్, టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ వంటి సంస్థలు నైపుణ్యం కగిన విదేశీ నిపుణులను అమెరికా ప్రాజెక్టులలో ఉంచడానికి చాలాకాలంగా హెచ్-1బీ వీసాలను వినియోగిస్తున్నాయి. ప్రస్తుతం హెచ్-1బీ వీసా దరఖాస్తుదారులకు లాటరీ విధానం ఉం. తొలుత లాటరీ దరఖాస్తుకు సాధారణ ఛార్జీలు కట్టాల్సి ఉంటుం. లాటరీలో ఎంపికైతే అదనపు ఛార్జీలు చ్లెంచాలి. చాలా సందర్భాల్లో కంపెనీలే వీసా ఛార్జీలను భరిస్తాయి. తాజాగా తీసుకున్న నిర్ణయం కంపెనీలకు పెను భారంగా మారనుం. ఇకపై అమెరికా వేకగా పనిచేస్తున్న కంపెనీలు విదేశీ నిపుణులను నియమించుకునేందుకు జారీ చేసే ఒక్కో వీసాపై ఏడాకి లక్ష డాలర్లు చెల్లించాల్సి వస్తుం.

## చెంచు రైతులకు పట్టాలు మంజూరు చేయండి: సీతక్క

**హైదరాబాద్,సెప్టెంబర్20(డిడీ9 వార్త ) :** భూ పంపిణీలో భాగంగా గత ప్రభుత్వాలు పేద చెంచు రైతులకు పంచిన భూములపై పట్టాలు మంజూరు చేయాలని పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి సీతక్క అధికారులను ఆదేశించారు. రంగారెడ్డి జిల్లా కడ్తాల్ కు చెంన చెంచు రైతులు శనివారం ప్రజా భవన్ భవన్‌లో మంత్రి సీతక్కను కలిసి తమ ఆవేదన తెలియజేశారు. 27 మం రైతులకు 1988లో కడ్తాల్ మండలంలోని అనుమాన్ పల్లి గ్రామపంచాయతీ పరిధిలో 54 ఎకరాలను అప్పటి ప్రభుత్వం కేటాయించిందని మంత్రి దృష్టికి తెచ్చారు. అయితే ధరణి వల్ల ఆ భూములపై తాము పట్టాలు కోల్పోయామని ఆవేదన వెలిబుచ్చిన చెంచు రైతులు 30 ఏళ్లుగా సేద్యం చేసుకుంటు-న్న భూములపై తమకు పట్టాలు ఇప్పించాలని మంత్రి సీతక్కకు విజ్ఞప్తి చేశారు. వారి విజ్ఞప్తికి స్పందించిన మంత్రి వెంటనే రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డికి ఫోన్ చేసి వీరందరికి న్యాయం చేయాలని ఆదేశించారు.

## రైలు ఢీకొని పట్టాలపై నడుస్తున్న ఇద్దరు మృతి

**హైదరాబాద్,సెప్టెంబర్20(డిడీ9 వార్త ):** పట్టాలపై నడుచుకుంటూ వెళ్తున్న ముగ్గురు యువకులను రైలు ఢీకొట్టిం. ఈ ప్రమాదంలో ఇద్దరు యువకులు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోగా మరో యువకుడు తీవ్రంగా గాయపడ్డాడు. ఈ విషాదకర సంఘటన హైదరాబాద్ సిటిలోని బొల్లారం రైల్వే స్టేషన్ సమీపంలో చోటు-చేసుకుం. సమాచారం అందుకున్న రైల్వే పోలీసులు వెంటనే సంఘటనాస్థలానికి చేరుకుని పరిశీలించారు. మృతదేహాలను పోస్ట్ మార్టం కోసం గాంధీ ఆస్పత్రికి తరలించారు. ఈ ప్రమాదంలో మృతి చెంన వారిని కార్థానా, మచ్చ బొల్లారం వాసులుగా గుర్తించారు. గాయపడిన మరో యువకుడు ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. ప్రస్తుతం అతని ఆరోగ్య పరిస్థితి పరిస్థితి విషమంగా ఉన్నట్లు- తెలుస్తోం.

## ట్రంప్‌తో దోస్తీ చేసి సాధించిందేమి

### టివీసా రుసుమలు పిడుగుపై ఓవైసీ విమర్శలు

**హైదరాబాద్,సెప్టెంబర్20(డిడీ9 వార్త ):** హెచ్-1బి వీసాలకు లక్ష డాలర్ల దరఖాస్తు రుసుము ఉత్తర్వులపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సంతకం చేయడం హాట్ టాపిక్‌గా మారిం. దీనిపై ఏఐఎంఐఎం చీఫ్ అసదుద్దీన్ ఒవైసీ శనివారంనాడు స్పంంచారు. ట్రంప్ ప్రభుత్వ హెచ్-1బి వీసా సిస్టమ్ దేశవ్యాప్తంగా ప్రకంపనలు సృష్టిస్తోందని, ముఖ్యంగా లబ్ధిదారులు గణనీయంగా ఉన్న తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లో ఈ ప్రభావం ఉంటుందని సామాజిక మాధ్యమం ట్రంప్‌కు వ్యతిరేకంగా నేను ఫిర్యాదు చేయడం లేదు. ఆయన ఏం చేయాలనుకున్నారో అది చేశారు. నేను ప్రభుత్వాన్నే ప్రశ్నించదలచుకున్నాను. హౌడీ మోడీ, నమస్తే ట్రంప్‌తో మీరు సాధించినదేమిటి? మాడిసన్ స్క్వేర్ గార్డెన్ వద్ద ఎన్‌ఐఆర్‌లందరినీ రప్పించి మీరు సాధించినదేమిటని ప్రశ్నించారు.

## నేడు పిత్రు అమావాస్య

### శ్రాద్ధ కర్మలు చేయలేని వారు తర్పణం వదలాలి

**తిరుమల,సెప్టెంబర్20(డిడీ9 వార్త ):** ప్రతి ఏడాది పిత్రు పక్షాలు 15 రోజుల పాటు జరుపుకోవడం ఆనవాయితీగా వస్తోం. పూర్వీకులకు, పిత్రు దేవతలను స్మరించుకునేందుకు, నివాళి అర్పించేందుకు, శ్రాద్ధకర్మలను నిర్వహించి తర్పణాలు విడిచేందుకు అనువైన సమయంగా భావిస్తారు. ఈ ఏడా ఈ పిత్రు పక్షాలు సెప్టెంబర్ 7న ప్రారంభమయ్యాయి. మహాలయ అమావాస్యతో ముగియనున్నాయి. ఆవారం పిత్రుపక్షం ముగియనుం. దీనిని మహాలయ అమావాస్యగా కూడా పిలుస్తారు. గణేష్ నవరాత్రి ఉత్సవాలు ముగిశాయి. వెంటనే సెప్టెంబర్ 7వ తేదీ నుంచి పిత్రుపక్షాలు ప్రారంభమయ్యాయి. అంతే కాకుండా ఈ పిత్రు పక్షాల సమయంలో ముఖ్యమైన 2 ఖగోళ ఘటనలు చోటు- చేసుకోబోతున్నాయి. సుమారు 100 ఏళ్ల తర్వాత ఈ ఘటన జరగనున్నట్లు- చెబుతున్నారు. అదేమిటంటే.. ఈ ఏడాది పిత్రుపక్షాలు గ్రహణంతో ప్రారంభమై.. గ్రహణంతోనే ముగియనున్నాయి. అంటే.. సెప్టెంబర్ 7వ తేదీ చంద్రగ్రహణం 2025తో ప్రారంభమై.. సెప్టెంబర్ 21వ తేదీన సంభవించబోయే సూర్యగ్రహణం 2025 రోజున ముగియనున్నాయి. ఈ పిత్రు పక్షాల సమయంలో పూర్వీకుల ఆశీస్సుల కోసం అలాగే పిత్రు దేవతలను సంతృప్తి పరిచేందుకు అనుకూలమైన సమయం. అలాగే.. మహాలయ పక్షంలో ఆచరించే శ్రాద్ధ కర్మలు, దానాలు, పుణ్య కార్యాల వల్ల సంతానం లేని వారికి సంతానం కగి, వంశాభివృద్ధి అవుతుంది. పిత్రు దోషాల వల్ల జీవితంలో ఎదురయ్యే సమస్యలు, అడ్డంకులు, ఆటంకాలు తొలగిపోతాయి. ఈ క్రమంలో పిత్రు దేవతల ఆశీర్వచనం కోసం పరిహారాలు పాటించా.జ్యోతిష్య శాస్త్రం ప్రకారం.. ఈ పిత్రు దోషాల వల్ల అనేక రకాల సమస్యలు కగే అవకాశం ఉంది. ముఖ్యంగా చేపట్టిన పనులలో పదే పదే ఆటంకాలు కలగడం, కీర్తి, గౌరవ ప్రతిష్టలకు భంగం వాటిల్లడం, కుటుంబంలో స్త్రీక్రి చిన్న వయసులోనే వైధవ్యం ప్రాప్తించడం, కుటు-ంబంలో ఎవరో ఒకరికి మానసిక స్థితి సరిగా లేకుండా ఉండటం, అన్నిటికంటే ముఖ్యంగా సంతాన భాగ్యం లేకపోవడం, ఒకవేళ సంతానం కలిగినా ఆ పుట్టిన సంతానం జీవించకపోవడం వంటి సమస్యలు సంభవించే అవకాశం ఉం. ఈ పిత్రు పక్షాలు ప్రారంభం సమయంలో ఇంటిని శుభ్రం చేసుకోవాలని శాస్త్రం చెబుతోం. ఇల్లు పరిశ్రుభంగా ఉంటే ఆ ఇంట్లో పిత్రుదేవతల శక్తి ప్రసారానికి అనువైనదిగా పరిస్థితులు అనుకూలంగా ఉంటాయి. అలా కాకుండా ఇల్లు మురికిగా ఉంటే ప్రతికూల శక్తులు ఉంటాయి.

## ఆదిపరాశక్తి రూపమే అమ్మవారు

**దసరా శరన్నవరాత్రుల ప్రత్యేకతే వేరు**



**విజయవాడ,సెప్టెంబర్20(డిడీ9 వార్త ):** అణువుల నుంచి బ్రహ్మాండాల వరకూ వ్యాపించిన విశ్వరూపిణి, విజయ వినోదిని ఆపరాశక్తి. ఒకరు కాదు, ఇద్దరు కాదు.. అమ్మల రూపంలో సమస్త మానవాళిని పులకింపజేయడానికి ఆ జగజ్జననియే తరలి వస్తున్న శుభవేళయే దసరా శరన్నవరాత్రులు. ఆశ్వీయుజ మాసం తొలి రోజుల్లో జరిగే ఈ రెండు వేడుకల్లోనూ కోట్లా మంతో ఆరాధనలు అందుకొనే దైవం ఒక స్త్రీమూర్తి కావడం విశేషం. ఆమెనే సకల జగముల నేలే జగదాంబ. ప్రతీ ఒక్క మానవ మాత్రునికీ అత్యంత విశిష్ఠమని చెప్పాలి. అమ్మవారిని రోజూ నిష్టగా పుల రూపాల్లో పూజించడంతో పాటు నైవేద్యాలు సమర్పించి ఆరదాధించడం ఈ పండగ ప్రత్యేకత. వర్షఋతువు తర్వాత వచ్చే శరదృతువు అంటేనే వెన్నెల కాచే చల్లని సమయం. దేవీ నవరాత్రులను కూడా ప్రతీ హైందవ సమాజమూ అత్యంత భక్తి ప్రపత్తులతో జరుపుకుంటుం. ఎందుకంటే, దుర్గాదేవి , అమ్మల గన్న యమ్మ ముగ్గురమ్మల మూలపుటమ్మ అన్నా.. ఎవరో కాదు, ఆ ఆపరాశక్తే. నమ్మిన వారికి, దైవిక సిద్ధాంతాన్ని ఆచరించే వారికి ఆమె అనేక రూపాలలో దర్శనమిస్తుం. ఈ శక్తి కూడా అనేక రూపాలలో కనిపిస్తున్న. అనంత విశ్వం మహాశక్తిపైనే ఆధారపడి ఉం. భారతీయ ధర్మశాస్త్రాలు ప్రతీ స్త్రీమూర్తినీ శక్తికి ప్రతీకగా అభివర్ణించాయి. ఆ మాటకొస్తే అవి నారీమణులను పూజ్యనీయుల జాబితాలోకే చేర్చాయి. త్రిమూర్తులను, త్రిమాతలను, ఇంకా మొత్తంగా దేవతల గణాన్నందరినీ సృష్టించింది ఆపరాశక్తియే. ఒక్కమాటలో చెప్పాలంటే, ఆమెనే యావత్ సృష్టికి కర్త కర్మ క్రియ. కాబట్టి, సర్వశక్తులకూ కేంద్రస్థానం ఈ మహాశక్తి. సృష్టికర్త, సంరక్షకురాలు, దుష్ట వినాశనకారి సర్వం ఆమెనే అని దేవీ భాగవత పురాణం పేర్కొన్న. ఏడు సింహాలతో కూడిన రత్నాల సింహాసనంపైన ఆశక్తి కూర్చుని ఉండడాన్ని త్రిమూర్తులు చూసినట్లు అందులో ఉందని వేదపండితులు చెప్తారు. ఆబీజమే (ఆపరాశక్తి) తనంతట తాను పురుషుడుగా, ప్రకృతి (స్త్రీ)గా విభజితమైనట్లు అష్టాదశ పురాణాలలో ప్రధానమైన బ్రహ్మ పురాణం తెలిపిం. దేవీ భాగవతం ప్రకారం శక్తిలోని శకు ఐశ్వర్యమని, క్తికి పరాక్రమమని అర్థం చెప్పారు. సృష్టి ఆరంభంలో ఒక్క దేవి మాత్రమే ఉందని, ఆమెయే ఈ బ్రహ్మాండాలన్నింటినీ సృష్టించిందని బహ్వృచోపనిషత్‌లోనూ కనిపిస్తుం. ఆమె నుండే త్రిమూర్తులు, సర్వమూ ఉద్భవించినట్టు కూడా అందులో ఉం. ఎప్పుడైతే భూమిమీద దానవత్వం పెరుగుతుందో అప్పుడు తాను అవతరించి దుష్టశిక్షణ జరుపుతానని జగజ్జనని అన్నట్టు దేవీసప్తశక్తి పేర్కొంటున్న. జగత్తులన్నింటికీ మూలమైన భగవంతుణ్ని సైతం సృష్టించిం భగవతి అయిన ఈ పరాశక్తియే. ఇంతేకాదు, ప్రతీ అణువణువులోని ప్రాణశక్తికి, ఆత్మయిక జీవుల్లో నిగూఢంగా ఉండే కుండలినీ శక్తులకూ, పరమాత్మలోని యోగ-మహామాయలకు.. అన్నింటికీ ఆమూలమూ ఆమెనే అని ఆధ్యాత్మిక వేత్తలు అంటారు. ఆ మహాశక్తి విశ్వరూపంలో మన దర్శనానికి అంంది అత్యల్పం. కాబట్టి, ప్రతి ఒక్కరూ అహాన్ని పక్కన పెట్టి శక్తి ఆరాధనకు సంసిద్ధులు కావాలి.శక్తి ఆరాధనను ఏదో ఒక మతానికో, వర్గానికో పరిమితం చేయనవసరం లేదు. విశ్వంలో కనిపించని శక్తులూ ఇంకా శాస్త్రవేత్తల మేధకు, విజ్ఞాన శాస్త్రాలకు అందకుండానూ ఉన్నాయి. అవన్నీ మహావిశ్వంలో భాగమే అయినప్పుడు, మానవాళికి సర్వతోముఖాభివృద్ధికి అవన్నీ ఉపయోగపడుతున్నప్పుడు వాటిని శక్తి రూపంలో ఆరాధించడంలో తప్పులేదు.

## రాజమండ్రి వాసులకు శుభ వార్తతిరుపతికి నేరుగా విమానసర్వీస్

**కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు వెల్లడి**

న్యూఢిల్లీ,సెప్టెంబర్20(డిడీ9 వార్త ): రాజమహేంద్రి ప్రజలకు కేంద్రం శుభవార్త చెప్పిం. తిరుపతికి నేరుగా ఇక విమానసర్వీసు నడపాలని నిర్ణయించిం. ఆంధ్రప్రదేశ్ సాంస్కృతిక రాజధానిగా పేర్కొనే రాజమహేంద్రవరం, ఆధ్యాత్మిక రాజధాని తిరుపతి మధ్య కొత్త విమాన సర్వీసు ప్రారంభం కానుండటంపై కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు హర్షం వ్యక్తం చేశారు. అక్టోబర్ 1 నుంచి ఈ మార్గంలో అలయన్స్ ఎయిర్ విమాన సర్వీసులు ప్రారంభమవుతాయని ఆయన వెల్లడించారు. అక్టోబర్ 1న ఉదయం 9.25గంటలకు తిరుపతి నుంచి రాజమహేంద్రవరం విమానం చేరుకుంటుందన్నారు. తిరుగు ప్రయాణం ఉదయం 10.15గంటలకు ఉంటుందని తెలిపారు. అక్టోబర్ 2వ తేదీ నుంచి ప్రతి మంగళ, గురు, శనివారాల్లో ఈ విమాన సర్వీసులు వారంలో మూడు రోజుల పాటు- సర్వీసులంస్తాయని 'ఎక్స్'లో పేర్కొన్నారు. ఈ కొత్త విమాన సర్వీసు ఉదయం 07:40 గంటలకు తిరుపతి నుంచి బయల్దేరి ఉదయం 9.25గంటలకు రాజమహేంద్రవరం చేరుకొని.. తిరిగి అక్కడ ఉదయం 9.50గంటలకు బయల్దేరి 11.20గంటలకు తిరుపతి చేరుకోనుం.ఈ కొత్త సర్వీసు ప్రాంతీయ కనెక్టివిటీ-ని పెంచడమే కాకుండా తిరుమలలో శ్రీవారిని దర్శించుకొనే భక్తులకు ఎంతో ఉపయుక్తం కానుందన్నారు. కనెక్టెడ్ ఆంధ్రప్రదేశ్ అన్న సీఎం చంద్రబాబు ఆలోచనకు అనుగుణంగా ఈ సర్వీసును ఏర్పాటు- చేయడం జరిగిందన్నారు. ఈ రూట్‌లో విమాన సర్వీసులు నడపనున్న అలయెన్స్ ఎయిర్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## విద్యావైద్య రంగాలను నిర్లక్ష్యం

**జగన్ పాలనపై మండిపడ్డ మంత్రి సంధ్యారాణి**

**అమరావతి,సెప్టెంబర్20(డిడీ9 వార్త ):** వైకాపా హయాంలో 17 మెడికల్ కాలేజీలు తెచ్చినట్లు జగన్ చెప్పిన మాటలు పచ్చి అబద్ధమని మంత్రి సంధ్యారాణి విమర్శించారు. ఐదేళ్లకాలంలో విద్యవైద్యరంగాలను పూర్తగా నిరల్క్ష్యం చేశారని మండిపడ్డారు. ఆయన హయాంలో రాష్ట్ర ఖజానా నుంచి ఒక్క రూపాయి కూడా ఖర్చు కాలేదని చెప్పారు. రూ.1,451 కోట్లు- పూర్తిగా కేంద్ర నిధులే అని.. రాష్ట్రం వాటా సున్నా అని పేర్కొన్నారు. పులివెందుల సహా పలు కాలేజీలకు ఎన్ఎంసీ అనుమతుల రద్దుకు జగన్ వైఫల్యమే కారణమన్నారు. తెదేపా పాలనలో మొత్తం 28 మెడికల్ కళాశాలలు స్థాపించాం. మా పార్టీ హయంలోనే నిమ్స్, స్విమ్స్, ఎయిమ్స్, జినోమ్ వ్యాలీ, మెడ్-టె-క్ సిటీ- వంటి సూపర్ స్పెషాలిటీ- సంస్థలు ఏర్పాటు- చేశాం. ప్రతి జిల్లాకు మెడికల్ కాలేజీ, ప్రతి కుటు-ంబానికి ఆరోగ్య బీమా సీఎం చంద్రబాబు సంకల్పం. పీపీపీ మోడల్‌లో అధునాతన వైద్య సదుపాయాలు కల్పిస్తామని సంధ్యారాణి అన్నారు.

## చెత్త నిర్మూలన లక్ష్యం కావాలి: డివిబి స్వామి

**ఒంగోలు,సెప్టెంబర్20(డిడీ9 వార్త ):** పల్లె సీమల్లో పచ్చదనం పెంచేందుకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందని మంత్రి డీబీవీ స్వామి అన్నారు. ప్రజలు స్వచ్ఛతకు ముందుకు రావాలని అన్నారు. ప్రజల సహకారంతోనే ఇది సాధ్యమని అన్నారు. ప్రకాశం జిల్లా టంగుటూరులో నిర్వహించిన 'స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్ర' కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. జగన్ చెత్త పన్ను వేసి ప్రజలను వేధిస్తే.. సీఎం చంద్రబాబు చెత్త నుంచి సంపద సృష్టిస్తున్నారని తెలిపారు. ప్రతి వ్యక్తి ఆరోగ్యం, ప్రతి కుటుంబ సాధికారత ప్రభుత్వ లక్ష్యమన్నారు. ప్లాస్టిక్ నిర్మూలన సమాజంలోని ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు.

## సైబర్ మోసంలో విశ్రాంత వైద్యుడు

**బాపట్ల,సెప్టెంబర్20(డిడీ9 వార్త ):** బాపట్ల జిల్లా చీరాల పోలీస్‌స్టేషన్ పరిధిలో భారీ మోసం జరిగిం. విశ్రాంత వైద్యుడి నుంచి సైబర్ నేరగాళ్లు రూ.1.10 కోట్లు- కాజేసిన ఘటన కలకలం రేపిం. చీరాలకు చెందిన ఓ విశ్రాంత వైద్యుడికి ఫోన్ చేసిన సైబర్ కేటుగాళ్లు.. మనీలాండరింగ్‌కు పాల్పడ్డావంటూ బెదిరించారు. డబ్బులు పంపిస్తే తిరిగి ఖాతాలో జమచేస్తామని చెప్పారు. నిజమేనని నమ్మిన విశ్రాంత వైద్యుడు.. పలు దఫాలుగా రూ.1.10 కోట్లు- పంపించాడు. ఆ తర్వాత నగదు తన ఖాతాలో జమకాకపోవడం, ఫోన్ చేస్తే స్విచ్ఛాఫ్ రావడంతో మోసపోయానని గ్రహించిన బాధితుడు చీరాల ఒకటో పట్టణ పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు- ఒకటో పట్టణ సీఐ సుబ్బారావు తెలిపారు

# ఐదేళ్లలో కోటిమంది మహిళలను కోటీశ్వరులను చేస్తాం

- **వడ్డీ వ్యాపారుల వద్దకు వెళ్లే దుస్థితి లేదు**
- **మహిళాశక్తి కార్యక్రమంలో డిప్యూటి సిఎం భటి**



**హైదరాబాద్,సెప్టెంబర్20(డిడీ9 వార్త ):** మహిళలను కోటీశ్వరులను చేసేవిధంగా ప్రభుత్వ కార్యక్రమాలు ఉన్నాయని తెలంగాణ డిప్యూటి సిఎం భట్టివిక్రమార్క తెలిపారు. మహిళలు కోసం ఉచిత బస్సు సౌకర్యం కల్పించామన్నారు. హైదరాబాద్ లో ఇందిరా మహిళా శక్తి కార్యక్రమంలో భట్టి విక్రమార్క హాజరయ్యారు. హైదరాబాద్‌లోని యూసుఫ్‌గూడ కోట్ల విజయభాస్కర్ రెడ్డి స్టేడియంలో జరిగిన ఇందిరా మహిళా శక్తి కార్యక్రమంలోమంత్రులు సీతక్క, వివేక్, పొన్నం ప్రభాకర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఐదేళ్లలో కోటిమం మహిళలను కోటీశ్వరులను చేయడం తమ లక్ష్యమని, మహిళలను ఇప్పటికే 150 ఆర్టిసి బస్సులకు యజమానులను చేశామని తెలియజేశారు. మరో 450 ఆర్టిసి బస్సులకు మహిళలను యజమానులను చేయబోతున్నామని, మహిళలు ఇక వడ్డీవ్యాపారుల వద్దకు వెళ్లాన అవసరం లేదని పేర్కొన్నారు. మహిళల ఉచిత బస్సు ప్రయాణం కోసం ప్రభుత్వం ఇప్పటి వరకు రూ. 7,422 కోట్లు- ఖ్లైంచిందని, 96 లక్షల కుటు-ంబాలకు సన్నబియ్యం అంంచామని అన్నారు. 41 వేల రేషన్ కార్డులు ఇచ్చామని, వడ్డీలేని రుణాలతో మహిళలు వ్యాపారాలు చేయాలని భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. మహిళలు మహారాణులుగా ఉండాలనే సంకల్పంతో కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తోందని మంత్రి సీతక్క అన్నారు. గతంలో డబ్బుల కోసం మగవారిపై ఆధారపడే పరిస్థితి ఉండే. మహిళలు ఆర్థికంగా బలపడేలా ప్రభుత్వం ప్రత్యేక పథకాలు తీసుకువచ్చింది. రేవంత్‌రెడ్డి ప్రభుత్వం వచ్చాక మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించాం. మహిళలకు కుట్టుమిషన్, ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్‌లు ఏర్పాటు- చేశాం. గ్రామీణ ప్రాంతాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహణ మహిళా సంఘాలకు అప్పగించాం. సీఎం రేవంత్ రెడ్డి మహిళలకు పెద్దపీట వేశారు. ఉచిత బస్సు సౌకర్యం అందిస్తుంటే.. భారత రాష్ట్ర సమితి ఈ పథకాన్ని అగౌరవపరుస్తూ మహిళలపై విమర్శలు చేస్తోందని మంత్రి సీతక్క అన్నారు. మహిళల సంక్షేమం, సాధికారత పట్ల కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని రాష్ట్ర మంత్రి సీతక్క అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో, డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క, మంత్రి పొన్నం ప్రభాకర్, వివేక్‌ల సహకారంతో తెలంగాణ మహిళల అభ్యున్నతికి అనేక పథకాలు అమలు చేస్తున్నామని ఆమె స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీ అంటేనే పేదల సంక్షేమాన్ని కోరే పార్టీ. ఇంరమ్మ కాలంలోనే మహిళా సంక్షేమానికి పెద్దపీట వేశారు. ఉక్కుమహిళగా నిలిచిన ఇందిరా గాంధీ, తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన సోనియమ్మ - ఇద్దరూ మహిళల సాధికారతకు ప్రతీకలని అన్నారు.గతంలోనే కాంగ్రెస్ ప్రభుత్వ ఆధ్వర్యంలో మహిళా సంఘాలు ఏర్పడ్డాయి. నేడు ప్రతి ఏడా 25 వేల కోట్ల బ్యాంకు రుణాలు మహిళలకు ఇస్తున్నాం. ఆ రుణాలతో మహిళలు పెట్రోల్ బంకులు, శక్తి క్యాంటీ-న్లు, సోలార్ ప్లాంట్లు- ఏర్పాటు- చేస్తున్నారు. మహిళల ద్వారా నడిచే వ్యాపారాలు కోట్లలో ఆదాయాన్ని రాబడుతున్నాయని సీతక్క వివరించారు. నారాయణపేట మహిళా సంఘం ఆరు నెలల్లోనే 13.80 లక్షల ఆదాయం సంపాదించిందని చెప్పారు. హైదరాబాద్ నగరంలో 35 ఇంద్ర మహిళా శక్తి క్యాంటీన్లు మహిళల ద్వారానే నడుస్తున్నాయని తెలిపారు. అంతేకాకుండా.. ఉచిత బస్సు ప్రయాణమే కాకుండా మహిళా సంఘాలను ఆర్టీసీ అద్దె బస్సుల యజమానులుగా చేస్తున్నాం. ప్రభుత్వ పాఠశాల యూనిఫామ్‌లు కూడా మహిళా సంఘాల ద్వారానే కుట్టిస్తున్నారు. దీంతో వారికి ఏటా 30 కోట్ల ఆదాయం వస్తోం. మహిళా సంఘ సభ్యుల కోసం 10 లక్షల ప్రమాద బీమా, రెండు లక్షల లోన్ బీమా కల్పించాం. ఇప్పటి వరకు 40 కోట్ల ఇన్సూరెన్స్ డబ్బులు చెల్లించాం అని వివరించారు. బీఆర్ఎస్ మహిళలతో దుర్మార్గంగా వ్యవహరించిం. మహిళల 1,800 కోట్ల పొదుపు డబ్బులను కూడా మింగేసిం. నాసిరకం బతుకమ్మ చీరలు ఇచ్చి మహిళలను అవమానపరిచిందన్నారు. ఇప్పుడు ఉచిత బస్సు ప్రయాణం పై తప్పుడు వీడియోలు సృష్టించి మోసం చేయాలని చూస్తోం. బతుకమ్మ పండుగను రాజకీయాలతో కలుషితం చేస్తోం. మహిళలు ఇకపై మోసపోవద్దని ఆమె పిలుపునిచ్చారు. కోటి మం మహిళలు కోటీశ్వరులు కావాలని సీఎం రేవంత్ రెడ్డి లక్ష్యంగా పెట్టుకున్నారు. ప్రతి మహిళా సంఘం ద్వారా వడ్డీ లేని రుణాలు అంస్తూ ఆర్థికంగా నిలబెడతాం. మహిళలు బలంగా ఉంటే కుటుంబం బలంగా ఉంటుం, దేశం బలంగా ఉంటుంది. కాబట్టి మహిళలందరూ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని దీవించాలని సీతక్క అన్నారు.









## భారీ వర్షాలతో నలుగురు మృత్యువాత

- **నాలుగు కుటుంబాలకు మంత్రి పరామర్శ**
- **ఒక్కో కుటుంబానికి 4లక్షల పరిహారం అందచేత**

**రాయచోటి,సెప్టెంబర్20(డిడీ9 వార్త ):** అన్నమయ్య జిల్లా కేంద్రం రాయచోటిలో శుక్రవారం రాత్రి కురిసిన భారీ వర్షానికి నలుగురు మృత్యువాత పడిన కుటుంబాలను రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పరామర్శించారు. ప్రభుత్వం తరఫున ఒక్కో కుటుంబానికి 5 లక్షల రూపాయల ఆర్థిక సాయం చెక్కులను మంత్రి అందజేశారు. వ్యక్తిగతంగా ఒక్కొక్కరికి లక్ష రూపాయల చొప్పున నాలుగు కుటు-ంబాలకు మంత్రి రూ.4 లక్షలు అందజేశారు. బాధిత కుటుంబ సభ్యులను ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకుంటుందని హామీ ఇచ్చారు. మృతుల కుటుంబ సభ్యులను జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్, ఎస్పీ ధీరజ్‌తో కసి మంత్రి పరామర్శించారు. శుక్రవారం రాత్రి వరదనీటిలో కొట్టు-కుపోయి షేక్ ముని, ఇలియాస్, గణేష్ అనే వ్యక్తులు మృతి చెందారు. నిన్న రాత్రి గల్లంతైన బాక యామిని మృతదేహాన్ని ఇవాళ ఉదయం గుర్తించారు. సంఘటనా స్థలం నుంచి రెండు కిలోమీటర్ల దూరంలోని మాండవ్య నదిలో ఉన్న మురుగు కాలువలో బాలిక మృతదేహం లభ్యమైంది. నాలుగు మృతదేహాలను ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కుటుంబ సభ్యులను మంత్రి ఓదార్చి ధైర్యం చెప్పారు. రాయచోటిలో గతంలో ఎన్నడూ లేని విధంగా భారీ వర్షాలు, వరదలు రావడంతోనే ప్రమాదాలు చోటు- చేసుకున్నాయని మంత్రి తెలిపారు. మురుగు కాలువల్లో కొట్టు-కుపోయి నలుగురు మృతి చెందడం కలచివేసిందన్నారు. ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. గత 30 ఏళ్లలో రాయచోటిలో ఇంతటి భారీ వర్షం ఎన్నడూ చూడలేదన్నారు.

## ట్రంప్ నిర్ణయంతో అమెరికాకే కష్టాలు

- **నిపుణులు ఇక యూఎస్ గడప తొక్కరు**
- **వికసిత్ భారత్‌కు ఇది టర్బో ఛార్జర్**
- **వీసా ధరలపై నీతి ఆయోగ్ మాజీ సిఇవో అమితాబ్‌కాంత్**

**న్యూఢిల్లీ,సెప్టెంబర్20(డిడీ9 వార్త ):** హెచ్-1బీ వీసాల దరఖాస్తు రుసుమును లక్ష డాలర్లకు పెంచుతూ డొనాల్డ్ ట్రంప్ యంత్రాంగం తీసుకున్న నిర్ణయంపై నీతి ఆయోగ్ మాజీ సీఈఓ అమితాబ్ కాంత్ స్పంంచారు. ఆ చర్య అమెరికానే ఉక్కిరిబిక్కిరి చేస్తుందని వ్యాఖ్యానించారు. ట్రంప్ విధించిన లక్ష డాలర్ల హెచ్-1బీ వీసా ఫీజు యూఎస్ ఆవిష్కరణలకు ఊపిరాడకుండా చేస్తుం. భారతదేశాన్ని టర్బోఛార్జ్ చేస్తుం. ప్రపంచస్థాయి ప్రతిభకు తలుపులు మూసేయడం వల్ల అమెరికాలో ఏర్పడాల్సిన ల్యాబ్స్, పేటెంట్లు-, ఆవిష్కరణలు, స్టార్టప్‌లు బెంగళూరు, హైదరాబాద్, పుణె, గుర్గావ్‌లకు వచ్చేస్తాయి. దాంతో భారతదేశంలో అత్యుత్తమ వైద్యులు, ఇంజినీర్లు, శాస్త్రవేత్తలు, ఆవిష్కర్తలు వికసిత్ భారత్ దిశగా దేశ పురోగతికి దోహదం చేసే అవకాశం ఉం. ఆమెరికాకు నష్టం కలిగించే ఈ నిర్ణయం భారత్‌కు లాభం చేకూర్చనుందని అమితాబ్‌కాంత్ ఎక్స్ వేదికగా పోస్టు పెట్టారు. మన దేశానికి మేలు చేకూర్చుతుందని ఆశాభావం వ్యక్తంచేశారు. ఇదొక నిర్లక్ష్యపూరిత ప్రయత్నం. మన శ్రామికశక్తిని ఎంతోకాలంగా బలోపేతం చేసిన, ఆవిష్కరణలకు దోహదం చేసిన, లక్షలాది మంది అమెరికన్లకు ఉపాధి కల్పించే పరిశ్రమలను ఏర్పాటు-చేయడంలో సహాయపడిన అధిక నైపుణ్యం కలిగిన కార్మికులను అమెరికా నుంచి దూరం చేయడమే అవుతోందని యూఎస్ కాంగెస్ సభ్యుడు రాజా కృష్ణమూర్తి అన్నారు. హెచ్-1బీ ప్రోగ్రామ్ అనేది ఆవిష్కరణలకు ప్రాణాధారం. దానిద్వారా ప్రపంచవ్యాప్తంగా ఉన్న టాలెంట్‌ను అమెరికా ఆకర్షిస్తోం. ఈ ఫీజు వల్ల ఇకపై అడ్డంకులు ఎదురుకానున్నాయి. ప్రపంచవ్యాప్తంగా ఉన్న టాలెంట్‌ను అమెరికా ఆకర్షిస్తోం. ఈ ఫీజు వల్ల ఇకపై అడ్డంకులు ఎదురుకానున్నాయి. ప్రపంచవ్యాప్తంగా ఉన్న టాలెంట్‌ను అమెరికా ఆకర్షిస్తోం. ఈ ఫీజు వల్ల ఇకపై అడ్డంకులు ఎదురుకానున్నాయి. భిన్నమైన టాలెంట్ ఆధారంగా నడిచే చిన్న వ్యాపారాలు, స్టార్టప్‌లను అణచివేస్తుం. ఆర్థికవ్యవస్థ దూసుకెళ్లేందుకు ఉపకరించే నిపుణులను దూరం చేస్తుందని జోబైడెన్ మాజీ సలహాదారు అజయ్ భుటోరియా అన్నారు. సాఫ్ట్‌వేర్, టెక్ పరిశ్రమకు నష్టం చేకూర్చనుందని అంచనా వేస్తున్నారు. స్టెమ్ కోర్సు ద్వారా యూఎస్ విద్యాభ్యాసం చేసినవారిపై ఇప్పటికే ఏఐ, టారిఫ్‌లు ప్రభావం చూపుతుండగా, ఈ ఫీజు పెనుభారం కానుందని చెప్తున్నారు. ఇకపై అమెరికా వేదికగా పనిచేస్తున్న కంపెనీలు విదేశీ నిపుణులను నియమించుకునేందుకు జారీ చేసే ఒక్కో వీసాపై ఏడాకి లక్ష డాలర్లు చెల్లించాల్సి వస్తుం. దాంతో ఆ సంస్థలు వారిని నియమించుకునేందుకు మొగ్గ చూపకపోవచ్చని తెలుస్తోంది.

# ఇవి వాడితే రాలమన్నా జుట్టు రాలదు..!



## హెయిర్ ఫాల్‌కు అద్భుత చిట్కాలు..

ప్రతి ఒక్కరి అందాన్ని జుట్టు రెట్టింపు చేస్తుంది. ఇందులో సందేహం లేదు. అందులోనూ నల్లని, వత్తైన జుట్టు ఉన్నవారిలో ఎట్రాక్షన్ కూడా ఎక్కువగానే ఉంటుంది. అది మగవారైనా, ఆడవారైనా వారి జుట్టే వారికి అదనపు అందాన్ని తెచ్చిపెడుతుంది. కానీ ప్రస్తుతం పరుగుల ప్రపంచంలో కౌమార దశలోనే జుట్టు రాలడం మొదలై యువకులను సైతం ఆత్మనిమ్యూనతకు గురిచేస్తుంది. వివాహ వయసుకు వచ్చేసరికి బాడీని ఎంత మెయింటెన్ చేసినా.. పైన బట్ట మాత్రం మన కాన్ఫిడెన్స్‌ను దెబ్బతీస్తుంటుంది. ఇందుకోసం చాలా మంది డాక్టర్ల దగ్గరకు వెళ్లి అనేక ట్రీట్‌మెంట్లు చేసుకుంటుంటారు. మరికొందరు విగ్గుల మార్గాన్ని ఎంచుకుంటారు. అయితే ఆయువర్వేద నిపుణులు, జుట్టు ఆరోగ్య నిపుణులు మాత్రం కొన్ని చిట్కాలు పాటించడం ద్వారా జుట్టు రాలడాన్ని తగ్గించడమే కాదు పూర్తి మానేలా చేయొచ్చంటున్నారు. దానికి తోడుగానే నల్లని, వత్తైన, దృఢమైన జుట్టును సొంతం చేసుకొచ్చవని, కాకపోతే కాస్తంత ఓపికగా వీటిని వినియోగించుకోవాలని చెప్తున్నారు.

సాధారణంగా జుట్టును ప్రత్యేక శ్రద్ధతో మెయింటెన్ చేయాల్సి ఉంటుంది. మన శరీరంలో ఏర్పడే చిన్నచిన్న లోపాలు కూడా జుట్టు రాలడానికి కారణం కావొచ్చు. కాగా కొన్ని హెయిర్ మాస్క్‌లను అప్లై చేయడం వల్ల మన జుట్టు బలపడేలా చేసుకోవచ్చు. అంతేకాకుండా వత్తైన జుట్టును పెంచడం కూడా సాధ్యమవుతోందని అంటున్నారు నిపుణులు. కాగా బయట దొరికే వాటికన్నా మెరుగైన ప్రయోజనాలను కలిగించే హెయిర్ మాస్క్‌లకు ఇంట్లోనే తయారు చేసుకోవచ్చని నిపుణులు చెప్తున్నారు. వీటికి ప్రత్యేక పదార్థాలు కూడా అవసరం లేదని, మన ఇంట్లో దొరికే వాటితోనే తయారు చేసేసుకోవచ్చని అంటున్నారు. మరి ఆ మాస్కులేంటో.. వాటిని ఎలా తయారు చేసుకుని వినియోగించాలో తెలుసుకుందామా..



**కొబ్బరినూనె, అవకాడో:** అరకప్పు అవకాడో గుజ్జు, రెండు టేబుల్ స్పూన్‌ల కొబ్బరినూని తీసుకుని బాగా మిక్స్ చేసుకోవాలి. ఆ మిశ్రమాన్ని జుట్టుకు బాగా పట్టించి.. ఒక ఐదు నిమిషాలు మర్దన చేసుకోవాలి. ఆ తర్వాత 30 నిమిషాలు ఆగి ఎప్పుడూ వినియోగించే షాంపుతోనే తలస్నానం చేయాలి. ఇలా వారంలో రెండు మూడు సార్లు చేయడం ద్వారా జుట్టు బాగా పెరుగుతుంది. అవకాడోలో ఉండే విటమిన్ ఇ, ఆరోగ్యకరమైన కొవ్వులు జుట్టుకు కావాల్సిన పోషణ అందిస్తాయి. కొబ్బరి నూనె ఎప్పటిలానే జుట్టు బలాన్ని పెంచుతుంది.

**తేనె, పెరుగు:** అర కప్పు పెరుగు, రెండు టీ స్పూన్‌ల తేనె, నచ్చితే ఒక గుడ్డు సొనను ఒక బౌల్‌లో వేసుకుని బాగా కలుపుకోవాలి. ఆ తర్వాత తయారైన మిశ్రమాన్ని జుట్టు కుదుళ్లకు అంటేలా అప్లై చేయాలి. ఆ తర్వాత 30 నిమిషాలు ఆగి సాధారణ షాంపుతోనే తలస్నానం చేసేయాలి. ఇలా చేయడం వల్ల మన జుట్టు మృదువుగా మారడమే బలంగా కూడా ఉంటుంది. ఇందులోని పెరుగు జుట్టుకు కావాల్సిన తేమను అందిస్తుంది. తేనెలో ఉండే యాంటీఆక్సిడెంట్లు జుట్టు రాలకుండా చేస్తుంది. గుడ్డు మన జుట్టు బలానికి పనిచేస్తుంది.

**ఆలివ్ ఆయిల్, గుడ్డు:** రెండు టీస్పూన్ల ఆలివ్ ఆయిల్, నిమ్మరసం ఒక చెంచా, ఒక గుడ్డు సొనను బాగా కలుపుకుని జుట్టుకు బాగా పట్టించాలి. 30 నిమిషాల తర్వాత గోరు వెచ్చని నీటితో తలస్నానం చేయాలి. ఇందులో వినియోగించిన గుడ్డు జుట్టుకు కావాల్సిన ప్రొటీన్స్‌ను అందిస్తుంది. ఆలివ్ ఆయిల్ జుట్టుకు కావాల్సిన తేమను, నిమ్మరసం జుట్టుకు కావాల్సిన మెరుపును అందిస్తాయి. అయితే వీటిని పాటించే ముందు వీటిలో దీనితో అయినా మీకు ఎలర్జీ ఉందేమో చూసుకోవాలి. లేని పక్షంలో ఇబ్బందులు పడాల్సి వస్తుంది. కాబట్టి ప్రతి ఒక్కరూ కూడా నిపుణుల సలహాతో చిట్కాలు పాటించడం మంచిదని నిపుణులు చెప్తున్న మాట.

# భోజనం తర్వాత

## స్నానం చేస్తే ఇన్ని సమస్యలా..!



భోజనం చేసిన తర్వాత స్నానం చేయడం చాలా మందికి అలవాటు. ఇలా చేయడం వల్ల శరీరం సేదతీరినట్లు అనిపించి వెంటనే నిద్ర వస్తుందని కొందరు చెప్తే.. మరికొందరు ఇంకేవేవో కారణాలు చెప్తారు. ఈ అలవాటు ప్రస్తుత విద్యార్థుల్లో కూడా పెరుగుతోంది. కానీ ఇది తీవ్ర ఆరోగ్య సమస్యలకు దారి తీస్తుందని, ఇలా చేయడం ఏమాత్రం మంచిది కాదని వైద్య నిపుణులు చెప్తున్నారు. మన శరీరంలో ఉండే సహసహానుభూత నాడీ వ్యవస్థ మన జీర్ణక్రియను నియంత్రిస్తుందని, భోజనం తర్వాత జీర్ణ ప్రక్రియ సాఫీగా సాగేలా ఈ నాడీ వ్యవస్థ చేస్తుందని వైద్యులు వివరిస్తున్నారు. కానీ భోజనం తర్వాత స్నానం చేయడం అనే అలవాటు ఈ పనితీరు మొత్తాన్ని ప్రభావితం చేస్తుందని నిపుణులు చెప్తున్నారు.

వేడి నీళ్లతో స్నానం చేసినప్పుడు శరీరంపై వేడి నీళ్లు పడిన వెంటనే శరీర ఉష్ణోగ్రతల్లో మార్పులు వస్తాయని, పెరిగిన వేడిని తగ్గించడం కోసం చర్మానికి దగ్గరగా ఉండే రక్తనాళాల్లో రక్తప్రసరణ పెరిగి శరీరాన్ని చల్లబర్చడానికి ప్రక్రియలు మొదలవుతాయి. అలా పెరిగే ఉష్ణోగ్రత చర్మం, రక్తం ద్వారా బయటకు పోతుంది. ఇది నాడీవ్యవస్థపై ప్రభావం చూపి జీర్ణ ప్రక్రియకు అడ్డంకులు ఏర్పడేలా చేస్తుందని నిపుణులు చెప్తున్నమాట. ఫలితంగా అరుగుదల తగ్గడం, ఎసిడిటీ సమస్య రావడంపాటు మరికొన్ని ఉదర సంబంధిత సమస్యలు కూడా వస్తాయని చెప్తున్నారు వైద్యులు. ఈ అలవాటును వీలైనంత త్వరగా మార్చుకోవాలని లేకుంటే అనేక సమస్యలకు పునాదిగా మారుతుందంటున్నారు నిపుణులు.


ఇలానే చేస్తూ ఉంటే మాల్‌అబ్జార్పషన్ సిండ్రోమ్ వచ్చే అవకాశఆలు ఉన్నాయంటున్నారు వైద్యులు. పోషకాలను పూర్తిస్థాయిలో గ్రహించడాన్ని శరీరం మానుకుంటుందని, దాని వల్లే పోషకాహార లోపం ఏర్పడి అనేక ఆరోగ్య సమస్యలు ఏర్పడతాయని చెప్తున్నారు.



కాబట్టి భోజనం తర్వాత స్నానం చేద్దామని అనుకునే వారు అప్రమత్తంగా ఉండాలని, భోజనానికి, స్నానానికి మధ్య కనీసం రెండు గంటల గ్యాప్ ఉండేలా చూసుకుంటే ఈ ప్రతికూల ప్రభావాలను కాస్తంత నియంత్రించవచ్చని చెప్తున్నారు. అయితే ఈ అలవాటును పూర్తిగా మానుకోవడం మంచిదని, వీలైతే స్నానం తర్వాత భోజనం చేయడం మన ఆరోగ్యానికి కూడా మేలు చేస్తుందని వైద్యులు అంటున్నారు.

మన భారతీయ సంస్కృతి, సంప్రదాయాలు కూడా స్నానం తర్వాతే భోజనం చేయాలని చెప్తాయని, భారతదేశ వైద్య విధానమైన ఆయుర్వేదంలో కూడా ఇదే ఉంటుందని వైద్యులు వివరిస్తున్నారు. స్నానం తర్వాత భోజనం చేయడం వల్ల శరీరం సేదతీరి గాఢ నిద్రకు సహకరిస్తుందని కూడా చెప్తున్నారు. అంతేకాకుండా భోజనం తర్వాత స్నానం చేయడం వల్ల రక్తపోటు అధికమవుతుందని, దాని కారణంగా అనేక ఇతర వ్యాధులు వస్తాయని అంటున్నారు వైద్యులు.

భోజనం తర్వాత స్నానం చేయడం అనే అలవాటు డీహైడ్రేషన్‌కు దారి తీస్తుందనేది నిపుణులు చెప్తున్న మాట. చల్లటి నీటి స్నానమైనా, వేడి నీటి స్నానమైనా మన శరీరంలోని నీటి శాతాన్ని ఆవిరయ్యేలా చేస్తుందని, తద్వారా డీహైడ్రేషన్ సమస్య వచ్చే అవకాశం ఉందని వైద్యులు అంటున్నారు. అదే విధంగా వేడి నీటి స్నానం చేయడం వల్ల బీపీ తాత్కాలికంగా పెరుగుతందని చెప్తున్నారు. ఇలా బీపీలో వచ్చే హెచ్చుతగ్గులు హైపర్‌టెన్షన్ ఉన్నవారికి పెద్ద సమస్యగా మారుతుందని వివరిస్తున్నారు.



# కరివేపాకుతో కమ్మని ఆరోగ్యం

కరివేపాకుతో ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలు ఉంటాయి. కరివేపాకులు ఎలా తీసుకున్నా మనకు మేలే చేస్తుంది. టీ కాసుకుని తాగినా సరే మనకు ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తుంది కరివేపాకు. కానీ కరివేపాకు వల్ల ఉండే ఆరోగ్య ప్రయోజనాలేంటంటే పక్కాగా చెప్పడానికి చాలా మంది కష్టపడతారు. కరివేపాకులో యాంటీ కార్సినోజెనిక్, యాంటీ ఇన్‌ఫ్లమేటరీ, యాంటీ డయామెటిక్, హెపటో ప్రొటెక్టివ్ అధికంగా ఉంటాయి. ఇవి అనేక వ్యాధుల నుంచి ఉపశమనం కల్పించడంతో పాటు మరెన్నో రోగాలు రాకుండా అడ్డుకుంటాయి కూడా. కరివేపాకు మన రక్తంలో చక్కెర స్థాయిలను తగ్గించడంతో పాటు గాయాలను త్వరగా నయం చేయడంలో కూడా కీలకంగా పనిచేస్తాయి. కరివేపాకును వంటలో వాడటం వల్ల వంటకం రుచితో పాటు మన ఆరోగ్యం కూడా పెరుగుతుందని వైద్య నిపుణులు చెప్తున్నారు.

కరివేపాకులో విటమిన్ సీ, ఏ, బీ, యాంటీ ఆక్సిడెంట్లు, ఐరన్, ఫాస్పరస్, ఐరన్, మెగ్నీషియం, ఫైబర్, కార్బోహైడ్రేట్స్ వంటి మరెన్నో మంచి పోషకాలు కరివేపాకులో పుష్కలంగా ఉన్నాయి. కరివేపాకులో ఇన్ని పోషకాలు ఉన్నప్పటికీ వీటిని ప్రతిరోజు మితంగానే తీసుకోవడం చాలా ముఖ్యం. లేనిపక్షంలో మన ఆరోగ్యంపై తీవ్ర ప్రతికూల ప్రభావం చూపుతుందని ఆరోగ్య నిపుణులు అంటున్నారు. మరి కరివేపాకుతో ఎలాంటి లాభాలు కలుగుతాయో చూద్దాం..

**మధుమేహం:**
ప్రతిరోజు ఉదయం పూట 10 కరివేపాకు ఆకులను మెత్తగా నమిలి గోరువెచ్చని నీరు తాగాలి. ఇలా చేయడం వల్ల మధుమేహ సమస్యను సులభంగా నియంత్రించొచ్చు. దాంతో పాటుగా కరివేపాకు మన పేగు ఆరోగ్యాన్ని కూడా పెంచుతుంది. విరేచనాలు, వాంతులను నియంత్రించడంలో కూడా కరివేపాకు అద్భుతంగా పనిచేస్తాయి.

**నోటి ఆరోగ్యం:**
నోటి దుర్వాసన సమస్య నుంచి కూడా కరివేపాకుతో ఉపశమనం లభిస్తుంది. రెండు నుంచి నాలుగు ఆకులను నమిలి తినడం ద్వారా, కరివేపాకు కషాయాలతో నోటిని పుక్కిలించడం ద్వారా మన నోటి వాసన మెరుగుపడుతుంది. ప్రతి రోజు ఉదయం టీ స్పూనుడు కరివేపాకు రసం తాగడం ద్వారా అజీర్ణం, మలబద్దకం వంటి సమస్యలకు చెక్ చెప్పొచ్చని నిపుణులు చెప్తున్నారు.

**రక్తపోటుకు దివ్య ఔషధం:**
కరివేపాకులు రోజు ఉదయాన్నే తీసుకోవడం ద్వారా మధుమేహంతో పాటు రక్తపోటు కూడా నియంత్రణలో ఉంటుంది. అధిక రక్తపోటుతో బాధపడే వారికి ఇది దివ్య ఔషధంలా పనిచేస్తుంది. ప్రతిరోజు ఉదయాన్నే కరివేపాకులు ఎలా తీసుకున్నా రక్తపోటును నియంత్రించడం సులభతరం అవుతుందనేది నిపుణులు చెప్తున్నమాట.





# నాగార్జున శివ.. మూవీ రీరిలీజ్

కొన్ని సినిమాలు ఎప్పటికీ ప్రేక్షకుల మదిలో గుర్తుండిపోతాయి. వాటిలోని సన్నివేశాలు ఎప్పటికీ ట్రెండింగ్‌లో ఉంటుంటాయి. అలాంటి వాటిలో ఒకటి 'శివ'. అగ్ర కథానాయకుడు నాగార్జున హీరోగా రాంగోపాల్ వర్మ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ చిత్రం మరోసారి అలరించేందుకు సిద్ధమైం. అక్కినేని నాగేశ్వరరావు జయంతి సందర్భంగా నాగార్జున దీని రీ రిలీజ్ తేదీని ప్రకటించారు. నవంబర్ 14న ఈ సినిమా 4కే వెర్షన్‌లో విడుదల కానున్నట్లు- తెలిపారు. 1989లో అన్నపూర్ణ స్టూడియోస్ బ్యానర్‌పై 'శివ' విడుదలై టాలీవుడ్‌లో చరిత్ర సృష్టించిం. 'శివ' సినిమాకు ముందు దీని తర్వాత అనేంతగా ప్రభావం చూపిం. దీని రీరిలీజ్ సందర్భంగా నాగార్జున మాట్లాడుతూ.. 'కొన్ని సినిమాలు తరాలు మారినా నిత్యనూతనంగానే ఉంటాయని నాన్న అనేవారు. అలాంటి చిత్రాల్లో 'శివ' కూడా ఒకటి. ఇప్పుడీ సినిమాను 4కేలో రిలీజ్ చేయడం ఎంతో ఆనందంగా ఉం. ఆయనకు ఇది మా నివాళి' అని తెలిపారు. మాఫియా నేపథ్యంలో కాలేజీ కుర్రాళ్ల మధ్య జరిగే రాజకీయాలపై ఈ సినిమా రూపొం. నాగార్జున సరసన అమల నటించిన ఈ చిత్రంలోని పాటలు నేటికీ -టె-ండింగ్‌లో ఉన్నాయి.

## 25 వరకు ఉంటామో పోతామోఓజి హైప్‌పై సిద్ధూ కామెంట్స్

పవన్ కల్యాణ్ అభిమానులతో పాటు- సినీప్రియులంతా ఎదురుచూస్తోన్న చిత్రం 'ఓజీ'. సుజీత్ దర్శకత్వంలో గ్యాంగ్‌స్టర్ యాక్షన్ థ్రిల్లర్‌గా రూపొందుతోన్న ఈ సినిమా సెప్టెంబర్ 25న ప్రేక్షకుల ముందుకురానుం. ఇప్పటికే దీనిపై వరుస పోస్టులతో పవన్ అభిమానులు సోషల్ మీడియాలో ట్రెండ్ క్రియేట్ చేస్తున్నారు. ఇప్పుడు వీరి జాబితాలో యంగ్ హీరో సిద్ధూ జొన్నలగడ్డ చేరారు. తాజాగా సిద్ధూ 'ఓజీ' హైప్ గురించి తన స్టైల్‌లో పోస్ట్ పెట్టారు. దాన్ని అభిమానులు షేర్ చేస్తున్నారు. ఓజీ' హైప్ ప్రభావం మా హెల్త్‌పై పడేలా ఉం. 25 వరకూ మేం ఉంటామో, పోతామో కూడా అర్థం కావట్లేదు. ఇప్పుడే ఇలాఉంటే ఇక 25 తర్వాత పరిస్థితి ఏంటో?. మీరు పవన్ కాదు.. మీరు గాలి తుపాను..' అంటూ పవన్‌ను తన పోస్ట్‌కు ట్యాగ్ చేశారు. దర్శకుడిని ట్యాగ్ చేస్తూ ఓజీ ఓ అద్భుతం అని సిద్ధూ పేర్కొన్నారు. ఈ సినిమా విడుదల తేదీ దగ్గర పడుతుండడంతో చిత్రబృందం ప్రచారం జోరు పెంచిం. తాజాగా ఇందులో పవన్ పాడిన జపనీస్ పాటను విడుదల చేసిం. చిన్నప్పుడు నా గురువు చెప్పిన హైకూ చెప్తాను విను. వాషి యో వాషి.. అంటూ పవన్ చెప్పిన ఈ జపనీస్ హైకూ ఆకట్టుకుంది.





## దీపిక తాజా కామెంట్స్ కల్కి గురించేనని ..

నెట్టింట వైరల్‌ప్రస్తుతం ఇండస్ట్రీలో హాట్ టాపిక్‌గా మారిన దీపిక.. తన తాజా పోస్ట్‌తో మరోసారి వైరల్‌గా మారారు. భారీ ప్రాజెక్ట్ 'కల్కి 2' నుంచి ఆమెను తొలగించడంపై రకరకాల కామెంట్స్ వినిపిస్తోన్న నేపథ్యంలో నటి తాజాగా ఇన్‌స్టాలో ఓ పోస్ట్ పెట్టారు. బాలీవుడ్ అగ్ర కథానాయకుడు షారుక్ ఖాన్‌తో కలిసి ఆమె ఆరో సినిమా చేయడం గురించి ఆనందం వ్యక్తం చేశారు. ఈసందర్భంగా షారుక్ తనకు నేర్పిన పాఠం గురించి ప్రస్తావించారు. అయితే ఆమె పరోక్షంగా 'కల్కి 2' గురించే మాట్లాడారని సోషల్ మీడియాలో నెటిజన్లు చర్చించుకుంటున్నారు. 18 ఏళ్ల క్రితం 'ఓం శాంతి ఓం' సినిమా చేస్తున్నప్పుడు నాకు షారుక్ కొన్ని పాఠాలు నేర్పారు. సినిమాతో మనం ఏం నేర్చుకున్నాం.. అందులో ఎవరితో చేస్తున్నామనే విషయాలే.. సినిమా విజయం కంటే ప్రాధాన్యమైన అంశాలని చెప్పారు. నేను ఆ మాటలనే పూర్తిగా నమ్ముతాను. అప్పటినుంచి నేను తీసుకునే ప్రతి నిర్ణయం వెనక ఆ పాఠాన్నే అమలుచేస్తున్నానని తెలిపారు. ఇక తాను షారుక్‌తో ఆరో సినిమాలో నటిస్తున్నట్లు- చెప్పారు. ప్రస్తుతం దీపిక కామెంట్స్ వైరల్‌గా మారాయి. షారుక్, దీపికల కాంబో 'కింగ్' సినిమా తెరకెక్కుతోం. సిద్ధార్థ్ ఆనంద్ దర్శకత్వంలో ఇ రానుంది. ఇక 'కల్కి 2898 ఏడీ' సీక్వెల్‌లో దీపిక నటించడం లేదంటూ నిర్మాణ సంస్థ పోస్ట్ పెట్టడం చర్చనీయాంశంగా మారిన విషయం తెలిసిందే. ఇప్పటికే ఆ చిత్ర దర్శకుడు నాగ్ అశ్విన్ దీనిపై పరోక్షంగా పోస్ట్ పెట్టారు. జరిగిన దాన్ని ఎవరూ మార్చలేరు. కానీ, తర్వాత ఏం జరగాలో మీరు ఎంచుకోవచ్చని రాసుకొచ్చారు. ఈ వ్యవహారంపై దీపిక ఎలా స్పందిస్తారా అని అందరూ అనుకున్నారు.

## మహాభారం నా 30 ఏళ్ల కల

ఇది సినిమా కాదు..ఓ యజ్ఞం'మహాభారతం' సినిమా కోసం తాను 30 ఏళ్ల నుంచి కలలు కంటున్నట్లు- ఆమిర్ ఖాన్ తెలిపారు. తాజాగా ఆయన ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ ఈ ప్రాజెక్ట్‌పై అప్‌డేట్ ఇచ్చారు. ఈ ఇతిహాసానికి జీవం పోయడానికి తాను మూడు దశాబ్దాలుగా ప్రయత్నం చేస్తున్నట్లు- తెలిపారు. ఇది తన జీవితంలో అత్యంత ముఖ్యమైన ప్రాజెక్ట్ అని చెప్పారు. ఈ సినిమా కోసం ఇప్పటికే పనులు ప్రారంభమయ్యాయి. మరో రెండు నెలల్లో స్క్రిప్ట్ పనులు మొదలుకానున్నాయి. దీనిని ఒక సినిమాగా కాకుండా యజ్ఞంలా పూర్తి చేయాలనుకుంటున్నా. ఈ సినిమా కోసం 30 సంవత్సరాలుగా ప్రణాళికలు వేసుకుంటున్నాను. ఇది నా జీవితంలోనే అతి ముఖ్యమైన ప్రాజెక్ట్. దీనికి ఎక్కువ సమయం పడుతుం. మీ అందరూ మెచ్చేలా రూపొంచాలనుకుంటు-న్నా. దీనికోసం మీరంతా సిద్ధంగా ఉండాలి' అని ఆమిర్ తెలిపారు. గతంలో కూడా ఆయన ఈ సినిమా గురించి మాట్లాడారు. దీన్ని ఒకే భాగంలో చూపించలేమని.. అందుకే సిరీస్‌లుగా అంంచాలని నిర్ణయించుకున్నట్లు- చెప్పారు. భారీస్థాయిలో ఈ ప్రాజెక్ట్ రూపొందనున్నట్లు- తెలిపారు. ఇండస్ట్రీలో ఎంతోమం దర్శకులు దీనికోసం వర్క్ చేయనున్నారని .. స్టోరీ రాయడం పూర్తైన తర్వాత నటీనటులను ఎంపిక చేస్తామని చెప్పారు. ఇక ఆమిర్‌ఖాన్ ఇటీ-వలే 'సితారే జమీన్ పర్', 'కూలీ' సినిమాలతో ప్రేక్షకులను మెప్పించారు. ప్రస్తుతం 'లాహోర్: 1947'లో నటించేందుకు సిద్ధమయ్యారు. రాజ్‌కుమార్ సంతోషి దర్శకత్వంలో ఇది తెరకెక్కనుంది. ఇందులో సన్నీదేవోల్ కీలకపాత్రలో కనిపించనున్నారు.



## ఓజీలో పవర్‌ఫుల్ రోల్‌లో శ్రియారెడ్డి

టాలీవుడ్ స్టార్ యాక్టర్ పవన్ కల్యాణ్ టైటిల్ రోల్‌లో నటిస్తోన్న పాన్ ఇండియా గ్యాంగ్ స్టర్ డ్రామా ఓజీ. సుజిత్ డైరెక్ట్ చేస్తున్న ఈ చిత్రంలో ప్రియాంకా అరుళ్ మోహన్ ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తుండగా.. ఇమ్రాన్ హష్మీ, అర్జున్ దాస్, ప్రకాశ్ రాజ్, శామ్, శ్రియా రెడ్డి కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఈ మూవీలో శ్రియారెడ్డి వన్ ఆఫ్ ది కీ రోల్ పోషిస్తుండగా.. డైరెక్టర్ సుజిత్ ఈ భామ కోసం ఎలాంటి పాత్రను రెడీ చేశాడోనని ఇప్పటికే మూవీ లవర్స్ తెగ చర్చించుకుంటున్నారు. అభిమానుల క్యూరియాసిటీ-కి తెరదించుతూ శ్రియా రెడ్డి రోల్‌పై క్లారిటీ- ఇచ్చేశారు మేకర్స్. తాజాగా ఓజీ నుంచి శ్రియా రెడ్డి ఫస్ట్ లుక్ పోస్టర్‌ను షేర్ చేశారు. ఓజీలో ఈ బ్యూటీ- గీత పాత్రలో కనిపించనుండగా.. చీరకట్టు-లో ఉన్న శ్రియారెడ్డి కోపంతో తుపాకి ఎక్కుపెట్టడం చూడొచ్చు. ఇంతకీ గీత తుపాకి ఎవరిపైకి ఎక్కుపెట్టిందనేది సస్పెన్స్ నెలకొంది. ఈ విషయంపై క్లారిటీ- రావాలంటే మరో 5 రోజుల దాకా వెయిట్ చేయాల్సిందే.ఓజీతో బాలీవుడ్ యాక్టర్ ఇమ్రాన్ హష్మీ టాలీవుడ్ డెబ్యూ ఇస్తున్నాడు. ఇటీవలే ఓజీ నుంచి అర్జున్ దాస్ క్యారెక్టర్ పోస్టర్‌ను కూడా విడుదల చేశారు మేకర్స్. బాక్సింగ్ ప్రిపరేషన్‌లో ఉన్న అర్జున్ దాస్ ఇం-టె-న్స్ పోస్టర్ నెట్టింట హల్ చల్ చేస్తోం. డీవీవీ ఎంటర్-టైన్‌మెంట్స్‌పై డీవీ దానయ్య, కళ్యాణ్ దాసరి నిర్మిస్తున్నారు. ఓజీకి ఎస్ థమన్ మ్యూజిక్, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు. ఓజీ సెప్టెంబర్ 25న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా తెలుగుతోపాటు- పలు భారతీయ భాషల్లో విడుదల కానుం. ఈ మూవీకి ఎస్ థమన్ మ్యూజిక్, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు.

